ESTD : 1999
# విజన్ ఆంధ్ర
తెలుగు దినపత్రిక
VISION ANDHRA TELUGU DAILY
స్టేట్ విజన్
STATE VISION
శనివారం 17-10-2026 పేజీలు : 16



మహబూబ్‌నగర్ జిల్లాలో రెండు

## కొత్త బార్లకు లక్కీడ్రా ద్వారా ఎంపిక

○ మహబూబ్‌నగర్ నగరపాలక సంస్థ, దేవరకద్ర మున్సిపాలిటీలో బార్ల ఏర్పాటుకు డ్రా



13 పేజీలో...

## మహబూబ్‌నగర్ కలెక్టరేట్‌లో ఘనంగా ఏడో రోజు బతుకమ్మ సంబరాలు

సంప్రదాయ ఆటపాటలతో సందడి చేసిన మహిళా ఉద్యోగినులు



13 పేజీలో...

సంగారెడ్డి జిల్లాలో

# ఘోర రోడ్డు ప్రమాదం..

○ ఆర్టీసీ బస్సును ఢీకొన్న ఆటో

○జోగిపేట--మెదక్ ప్రధాన రహదారిపై ప్రమాదం.. ఆటో డ్రైవర్ పరిస్థితి విషమం

○గుంతలమయమైన రోడ్డే ప్రమాదానికి కారణమని స్థానికుల ఆగ్రహం..

○ వెంటనే మరమ్మతులు చేపట్టాలని డిమాండ్

చౌటకూర్, అక్టోబర్ 16 విజన్ ఆంధ్ర: సంగారెడ్డి జిల్లాలో ఆందోల్ మండలంలోని ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ఆందోల్ మండలం చింతకుంట సమీపంలోని జోగిపేట--మెదక్ ప్రధాన రహదారిపై ఆర్టీసీ బస్సు, ఆటో ఎదురెదురుగా ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో ఆటో డ్రైవర్ తీవ్రంగా గాయపడగా, ఆయన పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. వివరాల్లోకి వెళ్తే.. జోగిపేట--మెదక్ ప్రధాన రహదారి గుంతలమయంగా



16 పేజీలో...

## గవర్నర్ కోటలో ఈరవత్రి అనిల్ కు ఎమ్మెల్సీ ఇవ్వాలి

నగర పద్మశాలి సంఘం

నిజామాబాద్ అక్టోబర్ 16:( విజన్ ఆంధ్ర ) గవర్నర్ కోటలో ఈరవత్రి అనిల్ ను తెలంగాణ శాసన మండలి సభ్యుడిగా నామినేట



7 పేజీలో...

## తానూర్--భైంసా మధ్య ఆర్టీసీ బస్సు నడపాలి

ఆటోలతో ప్రయాణికులకు ఇబ్బందులు.. ఆర్టీసీ అధికారులు స్పందించాలని ప్రజల విజ్ఞప్తి

తానూర్ : అక్టోబర్ 16 : విజన్ ఆంధ్ర. నిర్మల్ జిల్లా తానూర్ నుంచి భైంసా వరకు స్థానిక ఆర్టీసీ బస్సు నడిపించాలని ప్రజలు ఆర్టీసీ అధికారులను కోరుతున్నారు. ప్రస్తుతం ప్రయాణానికి ఆటోలపై ఆధారపడాల్సి వస్తుండటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. విద్యార్థులు, ఉద్యోగులు, ఇతర ప్రయాణికుల సౌకర్యార్థం ఆర్టీసీ అధికారులు స్పందించి తానూర్--భైంసా మధ్య బస్సు సర్వీసును ప్రారంభించాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

## కూకట్‌పల్లిలో ఘనంగా బతుకమ్మ వేడుకలు

వడ్డేపల్లి రాజేశ్వరరావు నివాసంలో సంప్రదాయబద్ధంగా బతుకమ్మ సంబరాలు



కూకట్ పల్లి (విజన్ ఆంధ్ర) అక్టోబర్ 17: తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగ వేడుకలు కూకట్‌పల్లిలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా భారతీయ జనతా పార్టీ కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు నివాసంలో ఆయన కుమార్తె కుటుంబ సభ్యులతో కలిసి బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్నారు. తెలంగాణ ఆడపడుచుల ఆత్మీయతకు, ప్రకృతి ఆరాధనకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను సంప్రదాయ బద్ధంగా జరుపుకున్నారు. రంగురంగుల పూలతో అందంగా పేర్చిన బతుకమ్మల చుట్టూ మహిళలు చేరి బతుకమ్మ పాటలు పాడుతూ, ఆటపాటలతో పండుగ సందడిని నింపారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు అందించడంలో బతుకమ్మ పండుగ కీలక పాత్ర పోషిస్తుందని ఈ సందర్భంగా పలువురు పేర్కొన్నారు. పూల పండుగగా పేరుగాంచిన బతుకమ్మ వేడుకలు మహిళల్లో ఐక్యతను, ఆత్మీయతను పెంపొందిస్తూ పండుగ వాతావరణాన్ని తీసుకొచ్చాయి.

## తెలంగాణలో విద్యుత్ డిమాండ్ ఆల్ టైమ్ రికార్డు



- తొలిసారిగా 20,000 మెగావాట్లు దాటింది

8 పేజీలో...

# అంబేడ్కర్ విగ్రహాన్ని తరలిస్తే భూపాలపల్లిలో భూకంపమే!

## అశాస్త్రీయ రోడ్డు విస్తరణ నిర్ణయాలను విరమించుకోవాలి

భూపాలపల్లి అక్టోబర్ 16 (విజన్ ఆంధ్ర) పట్టణ అభివృద్ధి పేరుతో భూపాలపల్లిలో చేపడుతున్న అశాస్త్రీయ రోడ్డు విస్తరణ పనుల్లో భాగంగా భూపాలపల్లి పట్టణంలోని డాక్టర్ బాబాసాహెబ్ అంబేడ్కర్ విగ్రహాన్ని అక్కడి నుంచి తరలించాలనే ఆలోచనను సంబంధిత అధికారులు, పాలకులు తక్షణమే విరమించుకోవాలని బీసీ, ఎస్సీ, ఎస్టీ జేఏసీ భూపాలపల్లి జిల్లా కన్వీనర్ రాదండి దేవేందర్ డిమాండ్ చేశారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేడ్కర్ విగ్రహాన్ని తరలించడం అంటే కేవలం ఒక విగ్రహాన్ని ఒకచోటు నుంచి మరోచోటుకు మార్చడం కాదని, యావత్ బీసీ, ఎస్సీ, ఎస్టీ సమాజ ఆత్మగౌరవాన్ని, సామాజిక న్యాయ ఆకాంక్షలను అవమానించడమేనని వారు పేర్కొన్నారు. అంబేడ్కర్ ఆశయాలు కోట్లాది ప్రజలకు స్ఫూర్తినిస్తున్నాయని, అలాంటి మహనీయుడి విగ్రహం విషయంలో అధికారులు, పాలకులు అత్యంత బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. రోడ్ల విస్తరణ, పట్టణ అభివృద్ధి అవసరమే అయినప్పటికీ, ఆ పేరుతో ప్రజల చారిత్రక, సామాజిక గుర్తింపులను దెబ్బతీసే నిర్ణయాలు తీసుకోవడం సరికాదని జేఏసీ నాయకులు స్పష్టం చేశారు. రోడ్డు విస్తరణకు సంబంధించి అధికారులు ఒక స్పష్టమైన ప్రణాళిక రూపొందించి, ప్రజల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోవాలని కోరారు. అభివృద్ధి అందరికీ ఉపయోగపడేలా ఉండాలి తప్ప, ఒక వర్గం ఆత్మగౌరవానికి



భంగం కలిగించేలా ఉండకూడదని అన్నారు. భూపాలపల్లిలో సర్కిల్ నిర్మాణం చేపట్టాలని అధికారులు, పాలకులు భావిస్తే, ఆ సర్కిల్ మధ్యలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేడ్కర్ విగ్రహమే కొనసాగాలని బీసీ, ఎస్సీ, ఎస్టీ జేఏసీ డిమాండ్ చేసింది. ఇంతకాలంగా అంబేడ్కర్ సెంటర్‌గా గుర్తింపు పొందిన ఆ ప్రాంతాన్ని అదే పేరుతో, అదే గౌరవంతో కొనసాగించాలని కోరారు. విగ్రహాన్ని తరలించాలనే ప్రతిపాదనను పునఃపరిశీలించి, తరలింపు ఆలోచనకు స్వస్తి పలకాలని మున్సిపల్ కమిషనర్‌తో పాటు సంబంధిత అధికారులను కోరింది. అంబేడ్కర్ విగ్రహాన్ని తరలించే ప్రయత్నం జరుగుతున్నట్లు తెలిసినా, బీసీ, ఎస్సీ, ఎస్టీ వర్గాలకు చెందిన కొందరు నాయకులు స్పందించకపోవడం విచారకరమని జేఏసీ విమర్శించింది. సామాజిక ఆత్మగౌరవానికి సంబంధించిన అంశాల్లో వ్యక్తిగత రాజకీయ ప్రయోజనాల కంటే సమాజ ప్రయోజనాలకే ప్రాధాన్యత ఇవ్వాలని హితవు పలికింది. అంబేడ్కర్ ఆశయాలను గౌరవించే ప్రతి ఒక్కరూ ఈ అంశంపై తమ వైఖరిని స్పష్టం చేయాలని కోరింది.

అంబేడ్కర్ విగ్రహాన్ని తరలిస్తే ప్రజాస్వామ్యబద్ధమైన ప్రజా ఉద్యమం మరింత ఉధృతమవుతుందని, అది పట్టణంలో పెద్ద ఎత్తున సామాజిక చైతన్యానికి దారితీస్తుందని జేఏసీ నాయకులు హెచ్చరించారు.

విగ్రహ పరిరక్షణ కోసం బీసీ, ఎస్సీ, ఎస్టీ మేధావులు, విద్యార్థులు, యువకులు, ప్రజాసంఘాల నాయకులు, ప్రజలు ఐక్యంగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. అంబేడ్కర్ విగ్రహాన్ని కాపాడుకోవడం అంటే ఒక విగ్రహాన్ని కాపాడుకోవడం మాత్రమే కాదని, సమానత్వం, స్వేచ్ఛ, సౌభ్రాతృత్వం, సామాజిక న్యాయం వంటి రాజ్యాంగ విలువలను కాపాడుకోవడమని వారు పేర్కొన్నారు.

## కేపీహెచ్‌బీ 9వ ఫేజ్ కాలనీ అభివృద్ధికి పూర్తి సహకారం అందిస్తా

### -వద్దేపల్లి రాజేశ్వరరావు



కూకట్ పల్లి (విజన్ ఆంధ్ర) అక్టోబర్ 17: కేపీహెచ్‌బీ కాలనీ 9వ ఫేజ్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కమిటీ నియామకమైన సందర్భంగా, నూతన అధ్యక్షులు జి. రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో కమిటీ సభ్యులు ఈరోజు బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వద్దేపల్లి రాజేశ్వరరావు ని ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వద్దేపల్లి రాజేశ్వరరావు నూతన కమిటీ సభ్యులందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తూ, వారిని శాలువాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం కాలనీ సభ్యులతో ఆత్మీయంగా మాట్లాడి, కాలనీలో నెలకొన్న సమస్యలు, చేపట్టాల్సిన అభివృద్ధి పనులు, స్థానిక ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రాజేశ్వరరావు మాట్లాడుతూ, కేపీహెచ్‌బీ 9వ ఫేజ్ కాలనీ అభివృద్ధికి తన వంతు పూర్తి సహాయ సహకారాలు అందిస్తానని కమిటీ సభ్యులకు హామీ ఇచ్చారు. కాలనీలోని సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని, త్వరలోనే కాలనీలో పర్యటించి స్థానిక సమస్యలను ప్రత్యక్షంగా పరిశీలిస్తానని తెలిపారు. కాలనీ అభివృద్ధి కోసం నూతన కమిటీ సమష్టిగా కృషి చేయాలని, ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యత ఇవ్వాలని ఈ సందర్భంగా ఆయన ఆకాంక్షించారు. అనంతరం కమిటీ సభ్యులు వద్దేపల్లి రాజేశ్వరరావు కి కృతజ్ఞతలు తెలియజేస్తూ, పరస్పరం ఆప్యాయంగా సంభాషించారు. ఈ కార్యక్రమంలో కెపిహెచ్బి కంటెస్టెంట్ కార్పొరేటర్ ప్రీతం రెడ్డి, కమిటీ సభ్యులు కే రాహుల్, కే చంద్రమోహన్ రెడ్డి, ఏం వీర గోవిందరావు, ఎన్ తిలక్ కుమార్, కృష్ణార్జున రెడ్డి,ఆర్. ఈశ్వర్ రెడ్డి, పీవీ సత్యనారాయణ, యాదిరెడ్డి, వై వెంకటరత్నం, విజయ్ కుమార్, నాగేశ్వరరావు, రామకృష్ణ రాజు, మధుసూదన్ రెడ్డి, చారి, నందయ్య, బాబురావు, బి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలి

### - వసంతనగర్, ఎన్‌ఆర్‌ఎస్‌ఏ కాలనీ, 9వ ఫేజ్‌లో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు పర్యటన

కూకట్ పల్లి (విజన్ ఆంధ్ర) అక్టోబర్ 17:ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించి, వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అధికారులను ఆదేశించారు. శుక్రవారం కేపీహెచ్‌బీ డివిజన్ మాజీ కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావుతో కలిసి వసంతనగర్, ఎన్‌ఆర్‌ఎస్‌ఏ కాలనీ, 9వ ఫేజ్ ప్రాంతాల్లో పర్యటించి స్థానిక సమస్యలను పరిశీలించారు.

**రోడ్లు, డ్రైనేజీ సమస్యలపై వినతి**

ఎన్‌ఆర్‌ఎస్‌ఏ కాలనీలో రోడ్లు, డ్రైనేజీ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ కాలనీ అసోసియేషన్ సభ్యులు ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేశారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే సంబంధిత అధికారులతో మాట్లాడి, సమస్యల పరిష్కారానికి అవసరమైన చర్యలు వెంటనే చేపట్టాలని సూచించారు.

**షటిల్ కోర్టుకు మరమ్మతులు చేపట్టాలి**

వసంతనగర్‌లోని షటిల్ కోర్టును పరిశీలించిన ఎమ్మెల్యే, కోర్టు దెబ్బతిన్న స్థితిలో ఉండటాన్ని గమనించారు. క్రీడాకారులకు ఇబ్బందులు కలగకుండా అవసరమైన మరమ్మతులు చేపట్టి, కోర్టును వినియోగంలోకి తీసుకురావాలని అధికారులకు సూచించారు.

9వ ఫేజ్ పార్కు పనులు త్వరగా పూర్తి చేయాలి

కేపీహెచ్‌బీ 9వ ఫేజ్‌లో పార్కు పనులు చాలాకాలంగా పెండింగ్‌లో



ఉండటంపై ఎమ్మెల్యే అసంతృప్తి వ్యక్తం చేశారు. మిగిలిన పనులను త్వరితగతిన పూర్తి చేసి, పార్కును ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ.. ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల కల్పనలో నిర్లక్ష్యానికి తావులేదని స్పష్టం చేశారు. రోడ్లు, డ్రైనేజీ వంటి సమస్యలకు ప్రాధాన్యతనిస్తూ పెండింగ్ పనులను త్వరగా పూర్తి చేయాలని, ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ పర్యటనలో జీహెచ్‌ఎంసీ, వాటర్ వర్క్స్ అధికారులు, డివిజన్ అధ్యక్షుడు కృష్ణారెడ్డి, కాలనీ అసోసియేషన్ ప్రతినిధులు, స్థానిక నాయకులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

## సింగరేణి బొగ్గు బావుల్లో దుర్గామాత నవరాత్రి పూజలు

### శ్రీసరస్వతీ దేవీగా భక్తులకు దర్శనమిచ్చిన ఏడుపాయల వనదుర్గామాత

పాపన్నపేట,అక్టోబర్16.(విజన్ ఆంధ్ర): ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శ్రీ ఏడుపాయల వనదుర్గామాత సన్నిధిలో దేవీశరన్నవరాత్రి ఉత్సవాలలో ఆరవ రోజైన శుక్రవారం రోజు దేవీ దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. అమ్మవారిని నవరాత్రుల ప్రత్యేక పూజారులు శ్రీ సరస్వతీ

దేవి అవతారంలో(తెలుపు వర్ణంలో) అమ్మవారి భక్తులకు దర్శనమిచ్చారు. అమ్మవారీ ఉత్సవ విగ్రహాన్ని నవరాత్రుల ప్రత్యేక పూజారులు అత్యంత సుందరంగా ముస్తాబు చేసి అనంతరం భక్తులకు దర్శనం కల్పించారు. నవరాత్రుల సందర్భంగా కర్ణాటక, మహారాష్ట్ర,హైద్రాబాద్ తదితర ప్రాంతాలకు చెందిన భక్తులు అధిక సంఖ్యలో తరలి వచ్చి ప్రత్యేక మంటపంలో ఏర్పాటు చేసిన అమ్మవారినీ దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ప్రత్యేక పూజారులు పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈకార్యక్రమంలో ఆలయ సిబ్బంది సూర్య శ్రీనివాస్, మధుసూదన్ రెడ్డి,ప్రతాప్ రెడ్డి, సాయిబాబా, నరేష్, మహేష్, యాదగిరి,దీపక్



రెడ్డి,బలరాం తదితరులు పాల్గొన్నారు. నవరాత్రుల సందర్భంగా ఏడుపాయల్లో నవ రాత్రుల సందర్భంగా భక్తులకు అన్నప్రసాదం కల్పించారు. ఏడుపాయల్లోభక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పాపన్నపేట ఎస్ఐ సారా శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో పోలీసులు గట్టి బందోబస్తు నిర్వహించారు.

# ఆర్కే5 గని ఆవరణలో ఘనంగా చండీ హోమం

## - పాల్గొన్న మంచిర్యాల మేయర్ దర్శి మధుకర్

నస్పూర్(మంచిర్యాల), అక్టోబర్ 16 (విజన్ ఆంధ్ర) : మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ఆర్కే5 గని ఆవరణలో శరన్నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని శుక్రవారం చండీ హోమం అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ ఆధ్యాత్మిక కార్యక్రమానికి మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ దర్శి మధుకర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

మేయర్‌తో పాటు కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, కార్పొరేటర్ తూముల నరేష్, డిప్యూటీ మేయర్ సల్ల రమ్య మహేష్, ఐఎన్‌టీయూసీ జిల్లా అధ్యక్షులు పుదరి తిరుపతి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రామగిరి బానేష్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు దుర్గామాతను దర్శించుకుని, వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య ప్రత్యేక పూజలు, హోమ క్రతువు నిర్వహించారు.

అనంతరం ఆలయ కమిటీ సభ్యులు మేయర్ దర్శి మధుకర్‌ను శాలువాతో ఘనంగా సత్కరించి, తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం భక్తులకు ఏర్పాటు చేసిన మహా అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో మేయర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ.. దుర్గాభవాని అమ్మవారి దివ్య ఆశీస్సులతో సింగరేణి



కార్మికులు, ఉద్యోగులు, పట్టణ ప్రజలందరూ ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ప్రార్థించినట్లు తెలిపారు. కార్మిక క్షేత్రంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొనడం ఎంతో సంతోషకరమని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో ఐఎన్‌టీయూసీ పిట్ సెక్రటరీ సంబయ్య, నాయకులు చంద్రమోహన్, ఎన్ఎస్‌యూఐ (బీూఖ×) నాయకులు భరత్ రెడ్డి, ఆలయ కమిటీ ప్రతినిధులు, సింగరేణి గని అధికారులు, కార్మికులు మరియు స్థానిక కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# చెంగిచెర్ల డివిజన్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా ఆసర్ల బీరప్ప

## -నియామక పత్రం అందజేసిన మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్



బోడుప్పల్, అక్టోబర్ 16 (విజన్ ఆంధ్ర) : బోడుప్పల్ సర్కిల్ పరిధిలోని చెంగిచెర్ల డివిజన్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా ఆసర్ల బీరప్ప నియమితులయ్యారు. ఈ మేరకు మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్ ఆయనకు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆసర్ల బీరప్ప మాట్లాడుతూ తనపై నమ్మకంతో పార్టీ ప్రధాన కార్యదర్శి బాధ్యతలు అప్పగించిన నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. బోడుప్పల్ నగర మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్,బోడుప్పల్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పోగుల దిలీప్ రెడ్డి, మేడ్చల్ జిల్లా బి-బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్‌లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.పార్టీ తనకు అప్పగించిన బాధ్యతలను చిత్తశుద్ధితో నిర్వర్తిస్తూ, చెంగిచెర్ల డివిజన్‌లో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని బీరప్ప స్పష్టం చేశారు. పార్టీ సిద్ధాంతాలు, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు, స్థానిక ప్రజల సమస్యలను నాయకుల దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. తనకు ఈ అవకాశం కల్పించిన పార్టీ నాయకుల నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని పేర్కొన్నారు.

# నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొన్న టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ బండి రమేష్

కూకట్ పల్లి (విజన్ ఆంధ్ర) అక్టోబర్ 17: నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ మరియు కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ బండి రమేష్ వివిధ ప్రాంతాల్లో నిర్వహించిన అమ్మవారి పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు.భరత్ నగర్ కాలనీలో నాగిరెడ్డి ఆహ్వానం మేరకు, మూసాపేట్ గూడ్స్ షెడ్ రోడ్డులో తూము మనోజ్ ఆహ్వానం మేరకు, బాలాజీ నగర్‌లో కృష్ణ రాజ్‌పుత్ ఆహ్వానం మేరకు నిర్వహించిన నవరాత్రి ఉత్సవాలకు హాజరై అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా బండి రమేష్ అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని, ప్రతి ఒక్కరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. నవరాత్రి ఉత్సవాలు భక్తి, ఆధ్యాత్మికత, ఐకమత్యానికి ప్రతీకలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమాల్లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, భక్తులు, మహిళా నాయకురాళ్లు, స్థానిక నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కొత్తకొండ ఆలయంలో సరస్వతీ దేవి అలంకారంలో అమ్మవారి దర్శనం

భీమదేవరపల్లి అక్టోబర్ 16 (విజన్ ఆంధ్ర): భద్రకాళి శరన్నవరాత్రుల సందర్భంగా కొత్తకొండ శ్రీ వీరభద్రస్వామి దేవస్థానంలో ఆరో రోజు అమ్మవారు సరస్వతీ దేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. మూలా నక్షత్రాన్ని పురస్కరించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా గణపతి పూజ, శైవశుద్ధి పుణ్యాహవాచనం, సర్వతోభద్ర మండల ఆవాహన, చతుఃషష్టి ఉపచార పూజలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో భక్తులు, అర్చకులు, దేవస్థాన సిబ్బంది పాల్గొన్నారు



# విద్యుత్ కోతల కారణంగా రైతుల తీవ్ర ఇబ్బందులు

**పంటలు చేతికొచ్చే సమయంం నాణ్యమైన విద్యుత్ ఇచ్చి పంటలు కాపాడాలి**

**అక్కన్నపేట మండల టిఆర్ఎస్ అధ్యక్షులుగా రాజు నాయక్**

**హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్**

హుస్నాబాద్ విజన్ ఆంధ్ర అక్టోబర్ 16 : తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా విద్యుత్ కోతల కారణంగా రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, పంటలు చేతికొచ్చే సమయంలో విద్యుత్ సరఫరా సక్రమంగా లేక పంటలు ఎండిపోతున్నాయని బీఆర్ఎస్ పార్టీ తరఫున హుస్నాబాద్ నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు వొడితల సతీష్ కుమార్ ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా శుక్రవారం రోజున అక్కనపేట మండల బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ రైతులు నెల తరబడి పెట్టుబడులు పెట్టి సాగు చేసిన పంటలకు విద్యుత్ కోతల వల్ల నష్టం వాటిల్లితే వారి కుటుంబాలు ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటాయని పేర్కొన్నారు. వ్యవసాయానికి అవసరమైన సమయంలో నాణ్యమైన, నిరంతర విద్యుత్ అందించడం ప్రభుత్వ బాధ్యత అని స్పష్టం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా వ్యవసాయానికి నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేయాలని,విద్యుత్ కోతల వల్ల నష్టపోతున్న రైతులకు తక్షణ సహాయం అందించాలని డిమాండ్ చేశారు.పంటలను కాపాడేందుకు ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టాలని



ఆయన కోరారు

**అక్కన్నపేట మండల బీఆర్ఎస్ పార్టీ నూతన కమిటీ ప్రకటన**

సిద్దిపేట జిల్లా అక్కన్నపేట మండలంలో బీఆర్ఎస్ పార్టీని మరింత బలోపేతం చేయడం, పార్టీ కార్యకలాపాలను ప్రజల్లోకి తీసుకెళ్లడం, కార్యకర్తలను సమన్వయం చేసుకోవడం లక్ష్యంగా హుస్నాబాద్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్ అక్కన్నపేట మండల బీఆర్ఎస్ పార్టీ నూతన కమిటీని నిర్ణయించారు.మండల అధ్యక్షులు రాజునాయక్,

మండల ఉపాధ్యక్షులు గొల్లెన రాజు,ప్రధాన కార్యదర్శి గద్దల రమేష్, ప్రచార కార్యదర్శి భైరగోని శ్రీనివాస్ నూతన కమిటీ సభ్యులు పార్టీ నాయకులు, కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ బీఆర్ఎస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని, ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం చేయాలని వొడితల సతీష్ కుమార్ సూచించారు.

# వైద్యులు, సిబ్బంది సమయపాలన పాటిస్తూ సమన్వయంతో పనిచేయాలి

## జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ నరేందర్

జన్నారం, అక్టోబర్ 16 (విజన్ ఆంధ్ర) : వైద్యులు, సిబ్బంది సమయపాలన పాటిస్తూ సమన్వయంతో పని చేయాలని మంచిర్యాల జిల్లా వైద్య ఆరోగ్యశా ఖ అధికారి డాక్టర్ నరందర్ రాథోడ్ సూచించారు.

శుక్రవారం రోజున జన్నారం మండలకేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆయన ఆకస్మికంగా సందర్శించి రికార్డులను, మందుల నిల్వలను తని ఖీ చేసి జాతీయ ఆరోగ్య కార్యక్రమాలపైన సమీక్ష నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వైద్యులు, వైద్య సిబ్బంది సమయపాలన పాటి స్తూ కేటాయించిన కేంద్రాలలో అందుబాటులో ఉండి సమన్వయంతో పని చేయాలని ప్రభావిత ప్రాంతాలలో తక్షణమే చర్యలు తీసుకోవాలని సూ చించారు. అదేవిధంగా గ్రామాలలో వైద్య శిబిరాల ను ఏర్పాటు చేసి ఆశా ఆరోగ్య కార్యకర్తలు ఇంటిం టికి తిరిగి రోగుల వివరాలను సేకరించి తగిన మం దులను ఇవ్వాలని అన్నారు. ముఖ్యంగా దోమల



ద్వారా వచ్చే మలేరియా, డెంగ్యూ, చికెన్ గుని యా ప్రబలే అవకాశం ఉన్నందున దోమలు కుట్ట కుండా చూసే విధంగా ప్రజలకు అవగాహన అవ గాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్ర మంలో స్థానిక వైద్యులు డాక్టర్ ఉమాశ్రీ, హెల్త్ సూపర్వైజర్లు , హెల్త్ అసిస్టెంట్లు, ఆరోగ్య కార్యక ర్తలు పాల్గొన్నారు.

# జనసేనలోకి గాయత్రి నగర్ డివిజన్ నాయకులు..

**- పవన్ కళ్యాణ్ సమక్షంలో పార్టీలో చేరిన తుంగం శ్రీనివాసరావు, పొట్నూరు శ్రీనివాసరావు**



కూకట్ పల్లి (విజన్ ఆంధ్ర) అక్టోబర్ 17:జనసేన పార్టీ సిద్ధాంతాలు, ఆశయాలకు ఆకర్షితులై కూకట్‌పల్లి నియోజకవర్గం గాయత్రి నగర్ డివిజన్‌కు చెందిన పలువురు నాయకులు జనసేన పార్టీలో చేరారు. పార్టీ జాయినింగ్ కమిటీ కన్వీనర్, కూకట్‌పల్లి నియోజకవర్గ జనసేన నాయకుడు ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ ఆధ్వర్యంలో తుంగం శ్రీనివాసరావు, పొట్నూరు శ్రీనివాసరావు జనసేనలో చేరారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ పార్టీ కండువాలు కప్పి వారిని సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ మాట్లాడుతూ.. జనసేన పార్టీ ఆశయాలు, సిద్ధాంతాలపై విశ్వాసంతో పార్టీలో చేరిన నూతన సభ్యులు కూకట్‌పల్లి నియోజకవర్గంలో పార్టీ బలోపేతానికి కృషి చేయాలని కోరారు. జనసేన సైనికులుగా ప్రజా సమస్యల పరిష్కారానికి, ప్రజాసేవకు ప్రాధాన్యతనిస్తూ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఐక్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ రాష్ట్ర నాయకులు, జాయినింగ్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# సరస్వతీ మాత అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చిన రేణుక ఎల్లమ్మ తల్లి

కుకునూరుపల్లి, అక్టోబర్ 16,విజన్ ఆంధ్ర : కుకునూరుపల్లి మండల కేంద్రంలోని శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయంలో శరన్నవరాత్రి ఉత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా 6వ రోజు అమ్మవారు మహాసరస్వతీ మాత అలంకారంలో భక్తులకు దివ్య దర్శనమిచ్చారు. భక్తులు భారీగా తరలివచ్చి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ప్రాంగణం భక్తుల నామస్మరణలతో మారుమోగింది. ఈ సందర్భంగా మహిళలు సామూహిక కుంకుమార్చన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం గౌడ సంఘం ఆధ్వర్యంలో మహా అన్నప్రసాదం వితరణ చేశారు.

# సిర్సన్న గ్రామంలో ఘనంగా కుంకుమార్చన కార్యక్రమం

ఆదిలాబాద్ రూరల్, సెప్టెంబర్ 16: భోరజ్ మండలంలోని సిర్సన్న గ్రామంలో దుర్గామాత ఆలయ ప్రాంగణంలో కుంకుమార్చన కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి, అమ్మవారి ఆశీస్సులు పొందారు. గ్రామం సుభిక్షంగా ఉండాలని, పాడిపంటలు సమృద్ధిగా పండాలని, ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని అమ్మవారిని ప్రార్థించారు.

ఈ కార్యక్రమంలో నాయిడి ప్రకాష్ రెడ్డి, కూర్మ కార్తీక్, ఆత్రం అజయ్, అంకత్ పోచన్న, వేద పండితులు మీసాల గంగన్నతో పాటు పలువురు భక్తులు పాల్గొన్నారు.

# బోడుప్పల్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ కార్యదర్శిగా ఊటుకూరి కిషన్ చారి

**నియామక పత్రం అందజేసిన మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్**

బోడుప్పల్, అక్టోబర్ 16 (విజన్ ఆంధ్ర): బోడుప్పల్ సర్కిల్ పరిధిలోని బోడుప్పల్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ కార్యదర్శిగా ఊటుకూరి కిషన్ చారి నియమితులయ్యారు. ఈ మేరకు మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్ ఆయనకు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఊటుకూరి కిషన్ చారి మాట్లాడుతూ, తనపై నమ్మకంతో పార్టీ కార్యదర్శి బాధ్యతలు అప్పగించిన జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే తన నియామకానికి సహకరించిన పార్టీ నాయకులకు ధన్యవాదాలు తెలియజేశారు. పార్టీ తనకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ, బోడుప్పల్ డివిజన్‌లో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని కిషన్ చారి పేర్కొన్నారు. పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు, స్థానిక ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. తనపై పార్టీ నాయకులు ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ పార్టీ అభివృద్ధికి నిరంతరం



పనిచేస్తానని స్పష్టం చేశారు.

# పద్మనగర్ ఫేజ్-2లో వైభవంగా అమ్మవారి నవరాత్రి ఉత్సవాలు!

**- పద్మనగర్ ఫేజ్-2లో వైభవంగా అమ్మవారి నవరాత్రి ఉత్సవాలు!**

**- భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు.. అమ్మవారి దర్శనానికి తరలివస్తున్న భక్తులు**

**- ఆధ్యాత్మిక శోభతో అలరారుతున్న ఉత్సవాలు**

**- ఉత్సాహంగా పాల్గొంటున్న స్థానికులు.. సమన్వయంతో ఏర్పాట్లు**

కుత్బుల్లాపూర్, అక్టోబర్ 16 (విజన్ ఆంధ్ర): పద్మనగర్ ఫేజ్-2లో అమ్మవారి నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో, అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి. నవరాత్రి వేడుకల్లో భాగంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహిస్తున్నారు. అమ్మవారి దర్శనం కోసం స్థానిక భక్తులు పెద్ద సంఖ్యలో తరలివస్తుండటంతో ఉత్సవ ప్రాంగణం ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని అమ్మవారిని వివిధ రకాలుగా అలంకరించి నిత్యం ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. భక్తులు కుటుంబ సమేతంగా హాజరై అమ్మవారిని దర్శించుకుంటూ భక్తిపారవశ్యంలో మునిగిపోతున్నారు. భక్తుల రాకతో ఉత్సవ ప్రాంగణంలో సందడి నెలకొంది.

**ఐకమత్యానికి ప్రతీకగా వేడుకలు**

నవరాత్రి ఉత్సవాలు ఆధ్యాత్మిక చింతనతోపాటు స్థానిక ప్రజల మధ్య ఐక్యత, సోదరభావాన్ని పెంపొందిస్తున్నాయి. ఉత్సవాల నిర్వహణలో స్థానికులు ఉత్సాహంగా భాగస్వాములవుతూ కార్యక్రమాలు విజయవంతంగా సాగేందుకు సహకరిస్తున్నారు. భక్తులకు ఎలాంటి



అసౌకర్యాలు కలగకుండా నిర్వాహకులు సమన్వయంతో ఏర్పాట్లు చేపడుతున్నారు. ఈ ఉత్సవాల్లో పుట్ట అనిల్ కుమార్, ఆదిత్య, సిద్ధు, గణేష్, చోటు, రెహమాన్, సమీర్, గిరి, రాము, ముష్కన్, సంజన, మహేష్, చందు, జాను, గౌతమి, సరిత, తేజ, ఝాన్సీ, అంబిక, తన్వి, సంయుక్త తదితరులు పాల్గొన్నారు. స్థానిక భక్తుల భాగస్వామ్యంతో పద్మనగర్ ఫేజ్-2లో నవరాత్రి వేడుకలు భక్తి, ఉత్సాహాల నడుమ కొనసాగుతున్నాయి.

# బతుకమ్మ వేడుకలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

**- రంగధాముని చెరువు వద్ద ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు**

కూకట్ పల్లి (విజన్ ఆంధ్ర) అక్టోబర్ 17:తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను మహిళలు, ఆడపడుచులు ఆనందోత్సాహాల మధ్య ఘనంగా జరుపుకునేలా అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఐడీఎల్ చెరువు (రంగధాముని చెరువు) వద్ద బతుకమ్మ వేడుకల నిర్వహణ కోసం చేపడుతున్న ఏర్పాట్లను ఎమ్మెల్యే పరిశీలించారు. ఈ సందర్భంగా సంబంధిత శాఖల అధికారులతో మాట్లాడి, వేడుకలకు వచ్చే మహిళలు, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. బతుకమ్మ వేడుకల ప్రాంగణంలో తాగునీరు, విద్యుత్, పారిశుధ్యం వంటి మౌలిక సదుపాయాలను సమృద్ధిగా కల్పించాలని, శాంతిభద్రతల పరిరక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అధికారులు నిరంతరం ఏర్పాట్లను పర్యవేక్షిస్తూ, ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ.. తెలంగాణ ఆడపడుచుల ఆత్మగౌరవానికి,



సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక అయిన బతుకమ్మ పండుగను ప్రతి ఒక్కరూ భక్తిశ్రద్ధలతో, సంతోషంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు. బతుకమ్మ వేడుకలు విజయవంతంగా నిర్వహించుకోవాలని, మహిళలందరూ సుఖసంతోషాలతో ఉండాలని, ప్రజలంతా ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ పగుడాల బాబురావు, డివిజన్ అధ్యక్షుడు ప్రభాకర్ గౌడ్, వెంకటేష్, వివిధ శాఖల అధికారులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# పేదింటి ఆడబిడ్డల పెళ్లిళ్లకు అండగా కళ్యాణలక్ష్మి పథకం

## - ఎమ్మెల్యే అనిల్ జాదవ్

బోథ్. అక్టోబరు 16. విజన్ ఆంధ్ర. రాష్ట్రంలో పేదింటి ఆడ బిడ్డలకు అండగా నిలవాలన్న సంకల్పతో కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ పథకాలను కేసీఆర్ ప్రభుత్వం అమల్లోకి తెచ్చిందని బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ అన్నారు. శుక్రవారం బోథ్, సోనాల మండలాలకు చెందిన కళ్యాణలక్ష్మి లబ్ధిదారులకు ఎమ్మెల్యే చెక్కులను అందజేశారు. బోథ్ మండల కేంద్రంలోని రైతు వేదికలో నిర్వహించిన కార్యక్రమంలో బోథ్ మండలానికి చెందిన 17 మంది, సోనాల మండలానికి చెందిన 8 మంది లబ్ధిదారులకు కలిపి మొత్తం 25 కళ్యాణలక్ష్మి చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద కుటుంబాలకు చెందిన ఆడబిడ్డల వివాహాలకు ఆర్థిక భరోసా కల్పించడంలో కళ్యాణలక్ష్మి పథకం కీలక పాత్ర పోషిస్తుందని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఆడబిడ్డల తల్లిదండ్రులకు వివాహ ఖర్చుల భారం తగ్గించేందుకు ఆనాటి ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రారంభించారన్నారు. పేద ప్రజల సంక్షేమం, ఆడబిడ్డల భవిష్యత్తుకు భరోసా కల్పించడం ప్రభుత్వాల బాధ్యత అని పేర్కొంటూ, అర్హులైన



ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా కృషి చేయాలని ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ తుల శ్రీనివాస్, సర్పంచుల సంఘం అధ్యక్షులు స్వామి, మాజీ అధ్యక్షుడు శ్రీధర్ రెడ్డి, మండల కన్వీనర్ నారాయణ రెడ్డి, సర్పంచులు రాజు రెడ్డి, రూప్చంద్, సంజయ్, బాబులాల్, అంబాజి, మాజీ సర్పంచ్ సురేందర్ యాదవ్, విడిసి చైర్మన్ పోతన్న, నాయకులు పట్టణ అధ్యక్షులు ప్రశాంత్, యూత్ అధ్యక్షులు ప్రవీణ్, నాయకులు రాకేష్ రెడ్డి, సంజీవ్, రఫీ, తదితరులు పాల్గొన్నారు.



## అలూర్-ధని రహదారి పనులకు శంకుస్థాపన

సారంగాపూర్, అక్టోబర్ 16 (విజన్ ఆంధ్ర ): సారంగాపూర్ మండలంలోని అలూర్ గ్రామం నుండి ధని గ్రామం వరకు సీఆర్ఆర్ (జ==) నిధులు రూ.3.60 కోట్లతో చేపట్టనున్న నూతన రహదారి నిర్మాణ పనులకు బీజేఎల్పీ నేత, ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రహదారి నిర్మాణం పూర్తయితే గ్రామాల ప్రజలకు రవాణా సౌకర్యాలు మెరుగుపడి, ప్రయాణ సమయం తగ్గుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఈర్ల చిన్నయ్య, మండల అధ్యక్షుడు కాల్వ నరేష్, నాయకులు పాల్గొన్నారు.

## పోచమ్మ వాడ యూత్ ఆధ్వర్యంలో ఆరవ రోజు సరస్వతిదేవిగా అమ్మవారి దర్శనం

## రెండవ వార్డు బిఆర్ఎస్ మాజీ కౌన్సిలర్ బోజు రమారవీందర్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు



హుస్నాబాద్ విజన్ ఆంధ్ర అక్టోబర్ 16 : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలోని స్థానిక పోచమ్మ వాడ యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న దేవీ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా 6 వరోజు శ్రీ సరస్వతి దేవిగా దర్శనమిస్తున్న అమ్మవారు ఈ సందర్భంగా కాలనీ వాసులు భక్తులు హుస్నాబాద్ మున్సిపల్ మాజీ కౌన్సిలర్ బోజు రమాదేవి రవీందర్ ఆధ్వర్యంలో కుంకుమ పూజ దేవి పూజను దేవిమండపంలో నిర్వహించారు. అమ్మవారి ఆశీస్సులతో రెండో వార్డు ప్రజలు సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో పాడిపంటలతో బాగుండాలని, బతుకమ్మ దసరా పండుగలు సంతోషంగా జరుపుకోవాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో గాలిపెల్లి పద్మ,బోజు కనుకవ్వ, కేడం సరోజన,బోజు సుధారాణి, బోజు రాధిక, జుల వాణి, బోజు అనిత, చల్ల పద్మ, బూరుగు రజిత, బూరుగు స్రవంతి,జాల సరిత,దండి చందన,భక్తులు మహిళలు మరియు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# అవంతినగర్‌లో రాజరాజేశ్వరి దేవి మాతను దర్శించుకున్న లయన్ ప్రేమ్ కుమార్

## - దీక్షలో ఉన్న చిన్నారులకు అభినందనలు

## - భారతీయ సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకోవాలి: లయన్ ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్



కుత్బుల్లాపూర్, అక్టోబర్ 16 (విజన్ ఆంధ్ర) : అవంతినగర్ ఈస్ట్ కాలనీలో కొలువుదీరిన శ్రీ రాజరాజేశ్వరి దేవి మాతను నేరేడుమెట్ వెస్ట్ జోన్ బిల్డర్స్ అసోసియేషన్ చైర్‌పర్సన్, లయన్ ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్ దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు, యువకులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. అనంతరం అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రేమ్ కుమార్ మాట్లాడుతూ, ఎంతో నియమనిష్ఠతో, ఉపవాస దీక్షలు చేపట్టి ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో పాల్గొంటున్న చిన్నారులను అభినందించారు. చిన్న వయస్సు నుంచే ఆధ్యాత్మిక భావాలను అలవర్చుకోవడంతో పాటు భారతీయ సంస్కృతి, సంప్రదాయాల గొప్పతనాన్ని తెలుసుకుని వాటిని గౌరవించుకోవాల్సిన బాధ్యత యువతపై ఉందని పేర్కొన్నారు. ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు యువతలో భక్తిభావాన్ని, క్రమశిక్షణను పెంపొందించడంతో పాటు సంప్రదాయాల పరిరక్షణకు దోహదపడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో దేవేందర్, ప్రభాకర్ రెడ్డి, ఎలందర్ రెడ్డి, కే.బి.ఎల్. నాయుడు తదితరులు, ఆలయ కమిటీ సభ్యులు, యువకులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

# జోర్దార్ గ కొనసాగుతున్న నవ రాత్రి పూజలు అన్నదానం

బాల్కొండ (నిజామాబాదు జిల్లా) విజన్ ఆంధ్ర (ఆర్. సి) అక్టోబర్ 16:- నిజామాబాదు జిల్లా బాల్కొండ లో ఉన్న శ్రీ నిమిషంభ దేవి అమ్మ వారి నవరాత్రి ఉత్స వాల్లో భాగంగా శుక్రవారం రోజున మంచిర్యాల, ఆదిలాబాద్, నిజామాబాదు, మెదక్, హైదరాబాద్, జగిత్యాల, నిర్మల్ జిల్లాల నుండే కాకుండా ఇతర గ్రామా ల్లోని దుర్గ మాత దీక్ష మాలధారణ స్వకరించిన భక్తులతో పాటు మహిళా మణులు అమ్మవారిని దర్శించుకొని,తమ మొక్కుల్ని ఓడి బియ్యాలు సమర్పించు కున్నారు. ఈ కార్యక్రమంలో బాల్కొండ శ్రీ నింషాంబ దేవి ఆలయానికి చెందిన సేవకులైన బ్రహ్మ రౌతు గంగాధర్,బి. ఆర్. నర్సింగ్ రావు, బి.సత్యనారా యణ,జనార్దన్,కమల్ వర్మ, నవనీత్, డా, పవన్ కుమార్, సూత్రవే సంతోష్ కుమార్, బి. సునీత, బి. మణెమ్మ మానే రావు,బి రాజేందర్, జయ చిత్ర,మమత,స్వప్న భక్తులకు ఆహ్వానం పలికి అమ్మవారి సేవలో పాల్గొన్నారు.

"అలకొండ పురి రమ్య నగై: నవబి రావృతా ! తత్రేషా తు మహాదేవి నిమిషాంబా ప్రతిష్ఠితా!! (తొమ్మిది ఏతైనా.నల్ల రాల్ల కొండల చేత చుట్టబడి ఉన్న అందమైన అల్లకుండ,వల్లకొండ, ఏ బాల్కొండలో కొలువై ఉన్న శ్రీ నిమిషంబ దేవి నిత్య నైవేద్య పూజలను అందు



గోవిందయ్య నేతృత్వంలో పూజలు జరిగాయని చరిత్ర ఆధారాల వల్ల తెలుస్తుంది. బాల్కొండ లో పూర్వం నుండే అనగా అక్టోబర్ 2026 నాటికీ (967) సంవత్స రాలుగా నిత్య నైవేద్య పూజలు కొనసాగడం విశేషం పైగా భారత దేశంలోనే 4 వ ఆలయంగా ప్రసిద్ధి.ఇది ఇలా ఉండగా నవరాత్రుల ఉత్స వాల్లో భాగంగా ప్రతి నెల మొదటి శుక్రవారం అన్న దానంలో భాగంగా అక్టోబర్ 16 శుక్రవారం టోకెన్ నేం (81) హైదరాబాద్ లోని సైనిక పురికి చెందిన ధనలకోట భూపతి వర్మ జ్యోతి, మనోజ్,స్వప్న, వి. వినేద్ర వర్మ,సౌమ్య వై. అరన్ కుమార్, స్రవంతి కుటుంబం ఆధ్వర్యంలో అన్నదానం నిర్వా హిశీచారని ఆలయ సేవకులు బి. గంగాధర్ తెలిపారు. మహా దానం"అన్నదానం చేస్తే పుణ్యఫలం, ఆకలితో ఉన్న వారికి అన్నం దానం చేయడం వల్ల "నిత్యం అన్నపూర్ణ " కొలిచినట్లే కాకుండా ఆ ఇంట్లో సిరి సంపాదలకు నిలయంగా మారు తుందని ఆలయ సేవకులు బి. ఆర్. నర్సింగ్ రావుఈ సందర్బంగా విజ్ఞప్తి చేసారు.

ఆలయంలో పనులకు చేయూత ఇవ్వండి

ఈ ఆలయంలో పలు అభివృద్ధి పనులు జరుగా నున్నాయని (1).ఆలయంలో ఉత్తర దక్షిణ సింహ ద్వారం పనులు.(2).శ్రీ నిమిషంబ దేవి కల్యాణ మండపం నిర్మాణం త్వరలో ప్రారంభం కాబోతున్నా యని అమ్మ వారి భక్తులు పంపే కానుకలు " శ్రీ నిమిషంబ దేవి టెంపుల్ డెవలప్మెంట్ సొసైటీ '' అకౌంట్ నుంబర్ 073710011109628 యూనియన్ బ్యాంకు అఫ్ ఇండియా ''బాల్కొండ '' నిజామాబాదు బ్రాంచి ఐ. ఆఫ్. ఎన్.సి. నేం.యి.బీ.ఐ.యన్. 0807371.లేదా క్యూ.. ఆర్. కోడ్ ద్వారా పంపి "స్క్రీన్ షాట్" ను 9666759297 నంబర్‌కు పంపాలని ఆలయ సేవకులు బ్రహ్మ రౌతు నర్సింగ్ రావు కోరారు.



# నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొన్న టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ బండి రమేష్

**- నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొన్న టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ బండి రమేష్**

మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా అక్టోబర్ 17 (విజన్ ఆంధ్ర బ్యూరో): నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ బండి రమేష్ వివిధ ప్రాంతాల్లో నిర్వహించిన అమ్మవారి పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. భరత్ నగర్ కాలనీలో నాగిరెడ్డి గారి ఆహ్వానం మేరకు, మూసాపేట్ గూడ్స్ షెడ్ రోడ్డులో తూము మనోజ్ గారి ఆహ్వానం మేరకు, బాలాజీ నగర్‌లో కృష్ణ రాజ్‌పుత్ గారి ఆహ్వానం మేరకు నిర్వహించిన నవరాత్రి ఉత్సవాలకు హాజరై అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా బండి రమేష్ అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని, ప్రతి ఒక్కరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. నవరాత్రి ఉత్సవాలు భక్తి, ఆధ్యాత్మికత, ఐకమత్యానికి ప్రతీకలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమాల్లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, భక్తులు, మహిళా నాయకురాళ్లు, స్థానిక నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# భూ రికార్డుల స్పష్టత కోసమే రీ సర్వే

**- తహసిల్దార్ వేణుగోపాల్**

కుకునూరుపల్లి, అక్టోబర్ 16,విజన్ ఆంధ్ర : భూభారతి కార్యక్రమంలో భాగంగా కుకునూరుపల్లి మండలంలోని పీటి వెంకటాపూర్ గ్రామంలో శుక్రవారం భూ భారతి రీ –సర్వేపై రైతులకు అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ వేణుగోపాల్ మాట్లాడుతూ.. భూముల రీ సర్వే ద్వారా భూముల హద్దులు, విస్తీర్ణం, సర్వే నంబర్లు, రెవెన్యూ రికార్డుల్లో ఉన్న వివరాలను నిర్ధారించడమే రీ సర్వే ముఖ్య ఉద్దేశ్యమని పేర్కొన్నారు. భూములకు సంబంధించిన వివరాల్లో స్పష్టత ఉండటం వల్ల భూ యజమానులకు ప్రయోజనం కలుగుతుందని, భూ హద్దులకు సంబంధించిన సమస్యలను గుర్తించి పరిష్కరించేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు. భూ రికార్డుల నిర్వహణలో పారదర్శకత పెంపొదించేందుకు భూ భారతి కార్యక్రమం ద్వారా చర్యలు చేపడుతున్నట్లు తహసిల్దార్ వివరించారు.కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ దబ్బెట భాస్కర్, ఉపసర్పంచ్ బుర్రి కర్ణాకర్, జిపిఓ సుజాత, పంచాయతీ కార్యదర్శి తులసి, పాలకవర్గ సభ్యులు, రైతులు, గ్రామస్థులు పాల్గొన్నారు.



## సిర్సన్న గ్రామంలో భక్తిశ్రద్ధలతో ఘనంగా కుంకుమార్చన

**అమ్మవారి ఆశీస్సులతో గ్రామం సుభిక్షంగా ఉండాలని**

# భక్తుల ప్రత్యేక పూజలు



ఆదిలాబాద్ రూరల్, సెప్టెంబర్ 16: భోరజ్ మండలంలోని సిర్సన్న గ్రామంలో దుర్గామాత ఆలయ ప్రాంగణం భక్తిపారవశ్యంతో ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. దుర్గామాత సన్నిధిలో కుంకుమార్చన కార్యక్రమాన్ని భక్తులు అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి, కుంకుమార్చన సమర్పిస్తూ అమ్మవారి కృపాకటాక్షాలు తమపై ఉండాలని ప్రార్థించారు. గ్రామం సుఖసంతోషాలతో కళకళలాడాలని, పాడిపంటలు సమృద్ధిగా పండాలని, రైతులు సుభిక్షంగా ఉండాలని, ప్రజలందరూ ఆయురారోగ్యాలతో ఆనందంగా జీవించాలని దుర్గామాతను వేడుకున్నారు. భక్తులు భక్తిభావంతో పూజా కార్యక్రమాల్లో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందారు. ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు గ్రామంలో భక్తిభావాన్ని పెంపొందించడంతో పాటు ప్రజల్లో ఐక్యతను చాటుతాయని ఈ సందర్భంగా భక్తులు పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో నాయిడి ప్రకాష్ రెడ్డి, కూర్మ కార్తీక్, ఆత్రం అజయ్, అంకత్ పోచన్న, వేద పండితులు మీసాల గంగన్నతో పాటు పలువురు భక్తులు పాల్గొన్నారు.

# రొయ్యపల్లి గ్రామంలో బతుకమ్మ సంబరాలు బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న గ్రామ సర్పంచ్ పోచ గౌడ్



విజన్ఆంధ్ర హత్నూర : నియోజకవర్గంలో హత్నూర మండల పరిధిలోని రొయ్యపల్లి గ్రామంలో తెలంగాణ సాంప్రదాయాల ప్రకారం ఆడపడుచుల ఆత్మీయతకు ప్రత్యేక అయిన బతుకమ్మ పండుగను ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా రొయ్యపల్లి గ్రామ సర్పంచ్ పోచ గౌడ్ మాట్లాడుతూ మన తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలను కాపాడుకోవడంతో పాటు బతుకమ్మ పాటలను బావి తరాలకు అందించాలని సాంప్రదాయ బతుకమ్మ పాటలు పాడుతూ ఆటపాటలతో అక్క చెల్లెలు సందడి చేశారు గ్రామస్తులు మహిళలంతా కలిసికట్టుగా పాల్గొని పండుగ వాతావరణం ఆనందంగా జరుపుకున్నారు ఈ కార్యక్రమంలో రొయ్యపల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ పోచ గౌడ్. ఉప సర్పంచ్ వార్డు సభ్యులు గ్రామ మహిళలు గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలి

**- మండల అధ్యక్షుడు అజ్మీరా నందు నాయక్**



జన్నారం, అక్టోబర్ 16 (విజన్ ఆంధ్ర) : కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని కాంగ్రెస్ పార్టీ జన్నారం మండల అధ్యక్షుడు అజ్మీ రా నందు నాయక్ పిలుపునిచ్చారు. గురువారం రోజున ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ ఆదేశాల మేర కు మండలకేంద్రంలోని పార్టీ కార్యాలయంలో నూ తన మండల కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు నందు నాయ క్ మాట్లాడుతూ ప్రతి కమిటీ సభ్యుడు గ్రామ స్థాయిలో ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ఎప్పటికప్పుడు ప్రజలకు వివరిస్తూ పార్టీ బలోపేతా నికి కృషి చేయాలన్నారు. ఆనంతరం నూతన క మిటీ సభ్యులను పలువురు నాయకులు శాలువల తో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల ప్ర ధాన కార్యదర్శులు మేకల మాణిక్యం, హేమంత్ చారి, అడయి హన్మంతరావు, ఎన్ ఎస్ యూఐ జిల్లా అధ్యక్షులు సోహెల్ షా,పట్టణ అధ్యక్షులు మంద రాజేష్, ఉపాధ్యక్షులు కండ్లే చంద్రయ్య, ఆకుల సత్యనారాయణ, కార్యదర్శులు రవి నాయ క్, పాపగౌడ్,మల్క లక్ష్మణ్, జడి రాజేశ్వర్, పద్మారావు,నాయిని రమేష్ గౌడ్,సభ్యులు ఎండి అజా ర్,మర్రిపెల్లి చంద్రయ్య, లకాత్ తిరుపతి, కోడిజు ట్టు రాజన్న, చుంచు నర్సయ్య , రాహూల్ తది తరులు పాల్గొన్నారు.

# కాళికా దేవి కీ ఘనమైన అర్చన నిరాజనలు



బోథ్. అక్టోబర్ 16.విజన్ ఆంధ్ర : దసరా శరన్నవరాత్రులు లో భాగంగా బోథ్ మండలంలోని కౌర బి గ్రామంలో జై భవాని దూర్గ మండలి ఆధ్వర్యంలో కుంకుమార్చన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. కాళికా దేవి కీ సహస్రనామాలతో ప్రత్యేక అర్చనలు నిర్వహించారు. వేద పండితులు ధర్మారాజ్ శాస్త్రీ, వీరశైవ లింగాయత్ అర్చకులు వెండి సోమేశ్వర్ ఆధ్వర్యంలో కుంకుమ పూజ కార్యక్రమంను అత్యంత వైభవంగా నిర్వహించారు. నవరాత్రి ఉత్సవాల 9 ఆవతారలపై చరిత్రను భక్తులకు తెలియజేశారు. ఈ పూజ కార్యక్రమం లో అధిక సంఖ్యలో స్వాములు, భక్తులు, మహిళలు చిన్నారులు పాల్గొన్నారు.

# గిరిజనేతరులకు అమ్ముడుపోయారు



వాజేడు,అక్టోబర్16(విజన్ ఆంధ్ర):గిరిజనేతరులు బహుళ అంతస్తులు కడుతున్న వాజేడు ఎంపీడీవో,ఎంపీఓ నిమ్మకు నీరెత్తిన్నట్లుగా వ్యవహరిస్తూ, గిరిజనేతరులకు అమ్ముడుపోయారని అందుకే నోటీసులు ఇవ్వకుండా, చట్టం ఉల్లంఘన కేసు నమోదు చేయకుండా చోద్యం చూస్తున్నారని ఆదివాసి నవనిర్మాణ సేన ములుగు జిల్లా అధ్యక్షులు ఎట్టి విద్యాసాగర్ అన్నారు. శుక్రవారం ఏఎన్ఎస్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యాసాగర్ మాట్లాడుతూ.. వాజేడు ఏజెన్సీలో 1/70 చట్టం అమలులో ఉన్న యదేచ్ఛగా గిరిజనేతరులు బహుళ అంతస్తులు నిర్మిస్తున్న అధికారులు పట్టించుకోవట్లేదని ఆరోపించారు. ఆదివాసి సంఘాలు ఎన్నిసార్లు గ్రీవెన్స్ డే లో మెమోరాండాలు ఇచ్చిన స్పందన లేదన్నారు. బహుళ అంతస్తులకు పర్మిషన్ ఇచ్చే అధికారులను వెంటనే సస్పెండ్ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదేవిధంగా పెనుగోలు నుండి దిగివచ్చిన ఆదివాసులకు ఇంటి పన్నులు, ఇంటి పట్టాలు, కరెంట్ మీటర్ల సదుపాయం కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎస్ నాయకులు పాయం అజయ్, నారాయణ, కమల, మల్లయ్య, అంజలి తదితరులు పాల్గొన్నారు

# కాలం కరుణించక..

**- పొలాలకు ట్యాంకర్లతో నీరు పడుతున్న రైతులు**



కుకునూరుపల్లి, అక్టోబర్ 16,విజన్ ఆంధ్ర : కాలం కరుణించక.. సకాలంలో వర్షాలు కురవక పోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వర్షాభావ పరిస్థితుల కారణంగా పంటలను కాపాడుకునేందుకు రైతులు నానా అవస్థలు పడుతున్నారు. శుక్రవారం మండల పరిధిలోని తిప్పారంలో రైతులు ట్యాంకర్ల ద్వారా నీటిని పొలాలకు తరలించి పంటలకు అందిస్తున్నారు. వర్షాల కోసం ఎదురుచూసిన రైతులు, పంటలు ఎండిపోకుండా ఉండేందుకు ప్రత్యామ్నాయ మార్గాలను ఆశ్రయిస్తున్నారు. ట్యాంకర్ల ద్వారా నీటిని తెచ్చి పొలాలకు సరఫరా చేయాల్సి రావడంతో సాగు ఖర్చులు పెరిగి ఆర్థిక భారం పడుతోందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎల్నినో ప్రభావం ఎక్కువగా ఉండడంతో పంటలను కాపాడుకునేందుకు రైతులు పడుతున్న కష్టాలు స్థానికంగా చర్చనియాంశంగా మారాయి. ప్రభుత్వం ఇకనైనా స్పందించి ఆదుకోవాలని రైతులు వేడుకుంటున్నారు.

## గవర్నర్ కోటాలో ఈరవత్రి అనిల్ కు ఎమ్మెల్సీ ఇవ్వాలి

నిజామాబాద్ అక్టోబర్ 16:( విజన్ ఆంధ్ర ) గవర్నర్ కోటాలో ఈరవత్రి అనిల్ ను తెలంగాణ శాసన మండలి సభ్యుడిగా నామినేట్ చేయాలని నిజామాబాద్ నగర పద్మశాలి సంఘం అధ్యక్షుడు దత్తాద్రి కోరారు. ఈ మేరకు నిజామాబాద్ ప్రెస్ క్లబ్లో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. చేనేత కార్మికుల హక్కుల కోసం, గల్ఫ్ బాధితుల కోసం పోరాడిన వ్యక్తి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సత్యపాల్, రవి కుమార్, రాజేందర్, భూమేష్ తదితరులు పాల్గొన్నారు.

# భక్తి పారవశ్యంలో బంగారు మైసమ్మ ఆలయం

**•వైభవంగా మహా చండీయాగం, హోమ కార్యక్రమాలు..**

**•అమ్మవారిని దర్శించుకున్న ప్రముఖులు**



బెల్లంపల్లి అక్టోబర్ 16 విజన్ ఆంధ్ర: బెల్లంపల్లి జాతీయ రహదారి సమీపంలో కొలువైన బంగారు మైసమ్మ ఆలయం శుక్రవారం భక్తి పారవశ్యంతో ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. అమ్మవారి అనుగ్రహం కోసం ఆలయంలో నిర్వహించిన మహా చండీయాగం, హోమ కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో సాగాయి. పూజా కార్యక్రమాలతో ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మిక వాతావరణంతో నిండిపోయింది. అమ్మవారిని దర్శించుకునేందుకు వచ్చిన భక్తులతో ఆలయ పరిసరాలు సందడిగా మారాయి. మహా చండీయాగం, హోమ కార్యక్రమాల్లో మాజీ కౌన్సిలర్ గెల్లి రాజలింగం దంపతులు, టీబీజీకేఎస్ నాయకులు మల్రాజుల శ్రీనివాసరావు దంపతులు, టీపీసీసీ నాయకులు నాతరి స్వామి దంపతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు హోమ కార్యక్రమంలో భాగస్వాములై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తిపూర్వకంగా పూజలు చేస్తూ అమ్మవారి కృపాకటాక్షాలు కలగాలని ప్రార్థించారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య, రేణికుంట్ల ప్రవీణ్, కౌన్సిలర్లు డి.కొండ పద్మ, చింతల వసంత, నాయకులు దావ రమేష్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు బండి ప్రభాకర్, నాయకులు కంకటి శ్రీనివాస్, బి. కొండ రాజలింగు, నెల్లి రమేష్, దామెర శ్రీనివాస్, సబ్బని అరుణ్ ఆలయానికి చేరుకుని బంగారు మైసమ్మ అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా వారు ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి ఆశీస్సులు పొందారు. మహా చండీయాగం, హోమ కార్యక్రమాల సందర్భంగా ఆలయంలో భక్తి భావం వెల్లివిరిసింది. అమ్మవారి సన్నిధిలో భక్తులు పూజలు నిర్వహిస్తూ తమ కుటుంబాలు సుఖసంతోషాలతో వర్ధిల్లాలని, ప్రజలందరికీ ఆయురారోగ్యాలు, శాంతి సౌభాగ్యాలు కలగాలని ప్రార్థించారు. భక్తిశ్రద్ధలతో సాగిన ఈ కార్యక్రమంలో టీబీజీకేఎస్ నాయకులు, స్థానిక నాయకులు, భక్తులు పాల్గొన్నారు. అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించడంతో ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మిక వాతావరణాన్ని సంతరించుకుంది.

# మొకాశి ముండాల వద్ద ఘనంగా దసరా పూజలు

బెల్లంపల్లి అక్టోబర్ 16 (విజన్ ఆంధ్ర ) : కాసిపేట మండలంలోని దేవాపూర్, గాంధారి ఖిల్లా పొలిమేర ప్రాంతంలో కొలువై ఉన్న మొకాశి ముండాల వద్ద కోవ వంశ మొకాశీలు గురువారం దసరా పూజలను సంప్రదాయబద్ధంగా నిర్వహించారు. గ్రామ సర్పంచులు, పటేళ్ల సహకారంతో అర్ధరాత్రి వరకు పూజా కార్యక్రమాలు కొనసాగాయి. తమ పూర్వీకుల కాలం నుంచి కొనసాగుతున్న ఆనవాయితీని ప్రతి ఏటా నియమ నిష్ఠలతో నిర్వహిస్తున్నట్లు గాంధారి ఖిల్లా కోవ మొకాశి వంశీయుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు కోవ భాగుబాయి తెలిపారు. కోవ మొకాశీల వారసుడు కోవ సూరు మాట్లాడుతూ సంప్రదాయ ఆచారాలను పాటిస్తూ దసరా పూజలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమానికి సహకరించిన మద్దిమడ, దేవాపూర్, తాటిగూడ గ్రామాల సర్పంచులకు కృతజ్ఞతలు తెలిపారు.



కార్యక్రమంలో కాసిపేట మండల రాయి సెంటర్ సార్మేడి కుంరం జనార్ధన్, ఆదివాసీ సేన జిల్లా ఉపాధ్యక్షుడు కొడప అనంత్‌రావు, ప్రధాన కార్యదర్శి పెంద్రం శంకర్, వివిధ గ్రామాల పటేళ్లు, యువకులు, కోవ పరివార్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# పేద ప్రజలకు సీఎం రిలీఫ్ ఫండ్ సంజీవనిలా పని చేస్తుంది

**- మండల అధ్యక్షులు నందు నాయక్**

జన్నారం, అక్టోబర్ 16 (విజన్ ఆంధ్ర) : పేద ప్రజల కు సీఎం రిలీఫ్ ఫండ్ సంజీవనిలా పని చేస్తుంద ని కాంగ్రెస్ పార్టీ జన్నారం మండల అధ్యక్షులు అ జ్మీరా నందు నాయక్ అన్నారు. మండలంలోని పో నకల్, చెర్లపల్లె, చింతలపల్లె గ్రామాలకు చెందిన ప లువురికి మంజూరైన ముఖ్యమంత్రి సహాయ నిది చెక్కులను ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ ఆదేశాను సారం శుక్రవారం రోజున మండలకేంద్రంలోని పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షులు నందు నా యక్ లబ్ధిదారులకు అందజేశారు. అనంతరం ఆ యన మాట్లాడుతూ పేద ప్రజల ఆరోగ్య సంరక్షణ కోసం ఏర్పాటు చేసిన ముఖ్యమంత్రి సహాయనిది ఒక సంజీవనిలా పని చేస్తోందని అన్నారు.ఈ కా ర్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శులు మేకల మాణిక్యం, హేమంత్ చారి, అడయి హన్మంతరా వు, ఎన్ ఎస్ యూఐ జిల్లా అధ్యక్షులు సోహెల్ షా, పట్టణ అధ్యక్షులు మంద రాజేష్, ఉపాధ్యక్షులు కం ద్లే చంద్రయ్య, ఆకుల సత్యనారాయణ,



కార్యదర్శు లు రవి నాయక్, పాపగౌడ్, మల్క లక్ష్మణ్, జిడి రా జేశ్వర్, పద్మారావు, నాయిని రమేష్ గౌడ్, సభ్యు లు ఎండి అజార్,మర్రిపెల్లి చంద్రయ్య, లకావత్ తిరుపతి, కోడిజుట్టు రాజన్న, చుంచు నర్సయ్య , రాహుల్ తదితరులు పాల్గొన్నా రు.

## మామిండ్ల సత్తమ్మ మృతి పట్ల తోటకూర వజ్రేష్ యాదవ్ ప్రగాఢ సంతాపం



మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా అక్టోబర్ 17 (విజన్ ఆంధ్ర బ్యూరో): డీసీసీ సెక్రటరీ ఘట్కేసర్ మున్సిపాలిటీ మాజీ అధ్యక్షులు మామిండ్ల ముత్యాలు యాదవ్, మాతృమూర్తి మామిండ్ల సత్తమ్మ కన్నుమూయడం తీవ్ర విచారకరం. ఆమె మృతి పట్ల మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.

ఈ సందర్భంగా సత్తమ్మ గారి నివాసానికి వెళ్లి ఆమె పార్థివదేహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మామిండ్ల ముత్యాలు యాదవ్ గారితో పాటు కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

## 23 లక్షల విలువైన సీ ఎం ఆర్ ఎఫ్ చెక్కులు లబ్ధిదారులకు పంపిణీ.

ఆర్మూర్ నిజామాబాద్ జిల్లా అక్టోబర్ 16 (విజన్ ఆంధ్ర) : ఆర్మూర్ పట్టణంలోని పి వి ఆర్ భవన్ లో ఆర్మూర్ నియోజకవర్గానికి చెందిన లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి. సీ ఎం ఆర్ ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్మూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి పొద్దుటూరి వినయ్ కుమార్ రెడ్డి . 70 మంది లబ్ధిదారుల కు మొత్తం సుమారు రూ. 23 లక్షల విలువైన సీ ఎం ఆర్ ఎఫ్ చెక్కులను ఆయన చేతుల మీదుగా మండలాల మరియు పట్టణ అధ్యక్షులకు నాయకులకు అందజేశారు. అనారోగ్యంతో. చికిత్స పొందుతున్న. పేద మధ్యతరగతి కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఆర్థిక భరోసా అందించడం జరుగుతుందని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఆర్మూర్ నియోజకవర్గ మండలాల పట్టణ అధ్యక్షులు నాయకులు పార్టీ కార్యకర్తలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# తెలంగాణలో విద్యుత్ డిమాండ్ ఆల్ టైమ్ రికార్డు

## - తొలిసారిగా 20,000 మెగావాట్లు దాటింది

మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా అక్టోబర్ 17 (విజన్ ఆంధ్ర బ్యూరో): తెలంగాణ రాష్ట్రంలో విద్యుత్ రంగంలో సరికొత్త రిక నమోదైంది. అక్టోబర్ 15, 2026 ఉదయం 10:29 గంటలకు రాష్ట్రంలో ఎప్పుడూ లేని విధంగా అత్యధికంగా 20,003 మెగావాట్ల గరిష్ట విద్యుత్ డిమాండ్ నమోదైంది. గత ఆర్థిక సంవత్సరంలో (2025-26) నమోదైన 18,548 మెగావాట్ల గరిష్ట డిమాండ్‌తో పోలిస్తే ఇది ఏకంగా 1,455 మెగావాట్లు ఎక్కువ కావడం గమనార్హం. అదే రోజు రాష్ట్రవ్యాప్తంగా మొత్తం విద్యుత్ వినియోగం 334.54 మిలియన్ యూనిట్లకు చేరుకుంది. అక్టోబర్ 1 నుండి 15 వరకు సగటు దినసరి గరిష్ట డిమాండ్ 19,289 మెగావాట్లుగా, సగటు విద్యుత్ వినియోగం 321.34 మిలియన్ యూనిట్లుగా నమోదైంది.

**సదరన్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ పరిధిలో రికార్డులు:**

టీజీఎస్పీడీసీఎల్ పరిధిలో అక్టోబర్ 15న గరిష్ట విద్యుత్ డిమాండ్ 12,281 మెగావాట్లకు చేరగా, దినసరి విద్యుత్ వినియోగం 228.14 మిలియన్ యూనిట్లకు తాకింది. ఇది గతేడాది గరిష్ట దినసరి వినియోగం (222.34 ఎం యు) తో పోలిస్తే 5.80 మిలియన్ యూనిట్లు ఎక్కువ. ఇక రాజధాని హైదరాబాద్‌లోని జీహెచ్ఎంసీ జి హెచ్ ఎం సి, పరిధిలో అక్టోబర్ 15న సాయంత్రం 6:19 గంటలకు గరిష్ట డిమాండ్ 4,220 మెగావాట్లకు చేరుకుంది. గతేడాది అక్టోబర్‌లో నమోదైన 3,552 మెగావాట్లతో పోలిస్తే ఇది గణనీయమైన పెరుగుదల. నగరంలో గృహ, వాణిజ్య, ఐటీ మరియు పారిశ్రామిక కార్యకలాపాలు విస్తరించడం, అధిక ఉష్ణోగ్రతలు, ఉక్కపోత కారణంగా కూలింగ్ పరికరాల వాడకం విపరీతంగా పెరగడమే ఈ భారీ డిమాండ్‌కు ప్రధాన కారణమని అధికారులు తెలిపారు.

**విద్యుత్, నీటి పొదుపునకు పిలుపు:**

పెరుగుతున్న డిమాండ్‌కు తగ్గట్టుగా గ్రిడ్‌ను నిరంతరం పర్యవేక్షిస్తూ సరఫరాలో ఎలాంటి అంతరాయాలు కలగకుండా చర్యలు తీసుకుంటున్నట్లు టీజీఎస్పీడీసీఎల్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ జితేష్ వి. పాటిల్ తెలిపారు. భూగర్భ జలాలు పడిపోవడం వల్ల బోర్వెల్స్, వ్యవసాయ పంపుసెట్లపై ఆధారపడటం పెరిగిందని, ఇది గ్రిడ్‌పై అదనపు భారాన్ని మోపుతోందని ఆయన పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు వినియోగదారులు విద్యుత్‌ను విచక్షణతో వాడాలని, అలాగే నీటిని పొదుపు చేయాలని పిలుపునిచ్చారు.

**రైతుల కోసం 'పొలం బాట' కార్యక్రమం:**

వ్యవసాయ రంగానికి విద్యుత్ అత్యంత కీలకం కావడం గమనించిన పవర్ డిస్ట్రిబ్యూషన్ అధికారులు రైతులకు నిరంతరం అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగా గత వారంగా క్షేత్రస్థాయిలో విద్యుత్ సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించేందుకు అధికారుల బృందాలు 'పొలం బాట' పేరుతో ఉదయం పూట గ్రామాల్లో పర్యటిస్తున్నాయి. భూగర్భ జల మట్టాలు, మోటార్ల పనితీరు, పంటల ఆరోగ్యాన్ని నేరుగా పరిశీలిస్తూ.. లో-వోల్టేజ్, లైన్ ఫాల్ట్స్, ట్రాన్స్‌ఫార్మర్ల సమస్యలను ప్రాధాన్యత ప్రాతిపదికన పరిష్కరిస్తున్నాయి. సాగుకు ఎలాంటి అంతరాయం కలగకుండా చూస్తున్న ఈ రికార్డు స్థాయి డిమాండ్‌ను సమర్థవంతంగా నిర్వహిస్తున్న ఇంజనీర్లు, ఫీల్డ్ సిబ్బందిని ఎండీ జితేష్ వి. పాటిల్ ప్రత్యేకంగా అభినందించారు.

# భూపాలపల్లిలో కార్పొరేట్ షాపింగ్ మాల్‌కు ట్రాఫిక్ నిబంధనలు వర్తించవా?

భూపాలపల్లి అక్టోబర్ 16 (విజన్ ఆంధ్ర )పట్టణంలో ఓ కార్పొరేట్ షాపింగ్ మాల్ ను సినిమా హీరోయిన్ తో ప్రారంభించారు.కస్టమర్లు పార్కింగ్ స్థలం లేక రోడ్డుపై వాహనాలను నిలిపి షాపింగ్ చేస్తున్నారు.నేషనల్ హైవే పై ట్రాఫిక్ నిబంధనల అమలుపై ప్రశ్నలు తలెత్తుతున్నాయి. రహదారిపై వాహనాల పార్కింగ్, ట్రాఫిక్‌కు ఆటంకం, పాదచారుల ఇబ్బందులు వంటి సమస్యలు తీవ్రతరం అవుతున్నాయి.జిల్లా కేంద్రం నుండి నిత్యం వందలాది లారీలు, బస్సులు, భారీ వాహనాలు వెళ్తున్న క్రమంలో ట్రాఫిక్ అంతరాయం ఏర్పడి నిత్యం వాహనాల రాకపోకలకు ఇబ్బందులు తలెత్తుతున్నాయి. కార్పొరేట్ షాపింగ్ మాల్స్ కు పార్కింగ్ స్థలం లేకున్నా, ఫైర్ సేఫ్టీ లేకున్నా మున్సిపల్ అధికారులు పర్మిషన్ ఎలా ఇచ్చారు. చిన్న చిన్న షాపింగ్ ల వద్ద వాహనాలు ఆగితే రచ్చ రచ్చ చేస్తారు. ఇలాంటి కార్పొరేట్ షాప్ ల వద్ద భారీ గా ట్రాఫిక్ కు ఇబ్బందులు కలుగుతున్న




అధికారులకు మాత్రం కనిపించట్లేదా అని ప్రజలు చర్చించుకుంటున్నారు.

# ఎస్ఐఆర్ అభ్యంతరాలపై గడువులోగా ప్రతిపాదనలు సమర్పించాలి!

**- రాజకీయ పార్టీల ప్రతినిధులతో గాజులరామారం సర్కిల్ అధికారుల సమావేశం**

**- మార్పులు, చేర్పులు, సూచనలను సరైన కారణాలతో తెలియజేయాలి**

**- ఎన్నికల ప్రక్రియలో పారదర్శకతకు సహకరించాలని అధికారుల విజ్ఞప్తి**

కుత్బుల్లాపూర్, అక్టోబర్ 16 (విజన్ ఆంధ్ర): ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ -- ఎస్ఐఆర్) ప్రక్రియలో భాగంగా గాజులరామారం సర్కిల్ పరిధిలోని పోలింగ్ కేంద్రాలకు సంబంధించిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో అధికారులు సమావేశం నిర్వహించారు. శుక్రవారం (అక్టోబర్ 16) నిర్వహించిన ఈ సమావేశంలో ఎస్ఐఆర్ ప్రక్రియలో వచ్చిన అభ్యంతరాలు, వాటిపై చేపట్టాల్సిన చర్యలు, అవసరమైన మార్పులు, చేర్పులు, సూచనలపై చర్చించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ.. ఎస్ఐఆర్ ప్రక్రియకు సంబంధించి రాజకీయ పార్టీల ప్రతినిధులకు ఏవైనా అభ్యంతరాలు ఉన్నా, ఓటరు జాబితాలో మార్పులు, చేర్పులు అవసరమని భావించినా, అందుకు సంబంధించిన ప్రతిపాదనలను సరైన కారణాలతో నిర్ణీత గడువులోగా సమర్పించాలని కోరారు. ప్రతిపాదనలను పరిశీలించేందుకు వీలుగా సంబంధిత వివరాలు, ఆధారాలతో సమర్పించాలని సూచించారు. ఎన్నికల ప్రక్రియలో రాజకీయ పార్టీల భాగస్వామ్యం కీలకమని, ఓటరు జాబితా సవరణకు సంబంధించి తమ సూచనలు, అభిప్రాయాలను అధికారుల దృష్టికి తీసుకురావాలని తెలిపారు. ఎస్ఐఆర్ ప్రక్రియ సజావుగా కొనసాగేందుకు రాజకీయ పార్టీల ప్రతినిధులు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో గాజులరామారం ఏఈఆర్ఓ, డిప్యూటీ కమిషనర్ యు. వెంకటరాములు, ఏఈఆర్ఓ, ఏఎంసీ ప్రమీల, ఏఈఆర్ఓ, ఏసీపీ సుమిత్ర, ఎన్నికల సూపరింటెండెంట్ బి. బాలకృష్ణతో పాటు వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.



# తప్పిపోయిన రెండేళ్ల బాలికను గంటల వ్యవధిలో గుర్తించి కుటుంబ సభ్యులకు అప్పగించిన భూపాలపల్లి పోలీసులు

**తప్పిపోయిన రెండేళ్ల బాలికను గంటల వ్యవధిలో గుర్తించి కుటుంబ సభ్యులకు అప్పగించిన భూపాలపల్లి పోలీసులు**



భూపాలపల్లి అక్టోబర్ 16( విజన్ ఆంధ్ర ) పోలీస్ స్టేషన్ పరిధిలో మధ్యాహ్నం ఒంటి గంట సమయంలో లక్ష్మీ నగర్ లో నివాసం ఉండే ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం నుంచి వలస కూలీగా వచ్చిన ఒక వ్యక్తి తన రెండేళ్ల కుమార్తె కనిపించడం లేదని పోలీసులకు ఫిర్యాదు చేశాడు. వెంటనే ఇట్టి ఫిర్యాదు పై స్పందించి భూపాలపల్లి పట్టణ సిఐ సిహెచ్ శ్రీనివాస్ , ఎస్ఐ శ్రావణ్ కుమార్ మరియు పోలీస్ సిబ్బంది మెట్టు శ్రీనివాస్, రాంబాబు కానిస్టేబుల్ లు తక్షణ చర్యలు చేపట్టి బాలికను శాంతి నగర్ లో గుర్తించి, క్షేమంగా ఆమె కుటుంబ సభ్యులకు అప్పగించారు. తమ చిన్నారిని సురక్షితంగా తిరిగి అప్పగించిన పోలీసులకు బాలిక కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమయంలో భూపాలపల్లి పట్టణ సిఐ సిహెచ్ శ్రీనివాస్ మాట్లాడుతూ పిల్లల పట్ల ప్రత్యేక దృష్టి కేటాయించాలని పండగ సమయంలో పిల్లలను మరింత ఎక్కువగా గమనించాలని కోరడం జరిగినది.

# పేదింటి ఆడబిడ్డలకు వరం కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్

**58 కల్యాణ లక్ష్మి, 30 షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ**




ముధోల్ : అక్టోబర్ 16 : విజన్ ఆంధ్ర. పేదింటి ఆడబిడ్డలకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలు వరమని ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ అన్నారు. శుక్రవారం ముధోల్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో 58 కల్యాణ లక్ష్మి, 30 షాదీ ముబారక్ చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నియోజకవర్గంలో అర్హులైన లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పథకాల ప్రయోజనాలు అందేలా కృషి చేస్తున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన తులం బంగారం హామీని ఇప్పటివరకు అమలు చేయలేదని విమర్శించారు.

అనంతరం ముధోల్‌లో నిరుద్యోగ ఎస్సీ మహిళలకు ఉచిత కుట్టుమిషన్లను పంపిణీ చేశారు. వైష్ణవి యువభారత్ స్కిల్ అకాడమీ–శ్రీ టెక్ ఆధ్వర్యంలో ఉచిత శిక్షణ పొందిన మహిళలకు స్వయం ఉపాధి కల్పించే లక్ష్యంతో కుట్టుమిషన్లు అందించినట్లు పేర్కొన్నారు. వీటి ద్వారా మహిళలు ఆర్థికంగా స్వావలంబన సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు, వివిధ గ్రామాల సర్పంచులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# ఇసుక అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటాం

**– తహసిల్దార్ విజయ్ కుమార్**




నాగర్ కర్నూలు జిల్లా, (ఫోటో జర్నలిస్ట్ మల్లేష్ బాబు) అక్టోబర్ 16 అనుమతులు లేకుండా ఇసుక అక్రమ రవాణాకు పాల్పడితే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని తహసిల్దార్ విజయ్ కుమార్ అన్నారు శుక్రవారం మాట్లాడుతూ గురువారం మండలంలోని నడిగడ్డ గ్రామంలో అక్రమంగా నిలువచేసిన ఇసుక డంపులను గుర్తించి పంచనామా చేసి 14 టిప్పర్ల ఇసుకను సీజ్ చేసినట్లు తెలిపారు అదేవిధంగా ఈనెల 13న దాసుపల్లి గేటు దగ్గర పొలంలో అక్రమంగా నిలువ చేసిన ఇసుక డంపును గుర్తించి 7 టిప్పర్ల ఇసుకను స్వాధీనం చేసుకున్నామని తెలిపారు అదేవిధంగా ఇటీవల రామగిరి వద్ద అక్రమంగా నిలువచేసిన ఇసుక డంపులను గుర్తించి 10 టిప్పర్ల ఇసుకను కూడా స్వాధీనపరచుకున్నట్లు తెలిపారు అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు తప్పవని తహసిల్దార్ విజయ్ కుమార్ హెచ్చరించారు.

# హైదరాబాద్‌లో అర్ధరాత్రి 'ఆపరేషన్ కవచ్'

**- నంబర్ ప్లేట్ల ట్యాంపరింగ్‌పై పోలీసుల ప్రత్యేక నిఘా,**

**- 100 బృందాలు.. 3,000 మంది సిబ్బందితో విస్తృత నాకాబందీ,**

**- స్వయంగా క్షేత్రస్థాయి పరిశీలన చేసిన సీపీ సజ్జనర్,**

**-725 వాహనాలు డిటైన్.. 48 మంది అనుమానితులు అదుపులోకి,**

మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అక్టోబర్ 17 (విజన్ ఆంధ్ర బ్యూరో): నగరంలో శాంతిభద్రతల పరిరక్షణే ధ్యేయంగా హైదరాబాద్ సిటీ పోలీసు కమిషనరేట్ పరిధిలో అర్ధరాత్రి వేళ పోలీసులు ఆపరేషన్ కవచ్ పేరిట నాకాబందీ తనిఖీలు నిర్వహించారు. ఈ నెల 16న గురువారం అర్ధరాత్రి 1:00 గంట నుంచి తెల్లవారుజామున 3:00 గంటల వరకు నగరంలోని ప్రధాన కూడళ్ల వద్ద చేపట్టిన ఈ ఆపరేషన్‌లో 100కు పైగా బృందాలు, దాదాపు 3,000 మంది పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

సిటీ కమిషనరేట్ వ్యాప్తంగా జరుగుతున్న తనిఖీలను హైదరాబాద్ సీపీ వీసీ సజ్జనర్, స్వయంగా క్షేత్రస్థాయిలో పర్యటించి పరిశీలించారు. చంద్రాయణగుట్ట పరిసరాల్లో కాలినడకన తిరిగి వాహనాల తనిఖీలను క్షుణ్ణంగా పరిశీలించిన ఆయన, అనంతరం మైలార్‌దేవ్‌పల్లి మెహఫిల్ హోటల్ సమీపంలో, ఆరాంఘర్ ఆర్‌జీఐఏ పోలీస్ స్టేషన్ పరిధిలోని శంషాబాద్ సత్రమాయ్ వద్ద, అత్తాపూర్ పోలీసులు నిర్వహించిన హైదర్‌గూడ పిల్లర్ నెం. 133 వద్ద, బండ్లగూడ, రాజేంద్రనగర్ ప్రాంతాల్లో వాహన తనిఖీలను పరిశీలించి అధికారులకు తగిన మార్గదర్శకాలు అందించారు.

ఈ ప్రత్యేక డ్రైవ్‌లో నిబంధనలు ఉల్లంఘించిన మొత్తం 725 వాహనాలను పోలీసులు డిటైన్ చేయగా, 48 మంది అనుమానితులను అదుపులోకి తీసుకున్నారు. అలాగే 5 మైనర్ డ్రైవింగ్




కేసులు, ఒక ఆయుధం, 2 గంజాయి సంబంధిత కేసులతో సహా పలు ఇతర కేసులు నమోదయ్యాయి. జోన్ల వారీగా పరిశీలిస్తే.. గోల్కొండ జోన్‌లో అత్యధికంగా 213 వాహనాలు డిటైన్ కాగా, ఒకరిని అదుపులోకి తీసుకున్నారు; ఇక్కడ 2 మైనర్ డ్రైవింగ్, ఒక గంజాయి కేసు నమోదైంది. శంషాబాద్ జోన్‌లో 182 వాహనాలను డిటైన్ చేశారు. చార్మినార్ జోన్‌లో 127 వాహనాలను డిటైన్ చేసి, ముగ్గురు అనుమానితులను అదుపులోకి తీసుకోవడంతో పాటు ఒక ఆయుధాన్ని స్వాధీనం చేసుకున్నారు. రాజేంద్రనగర్ జోన్‌లో 100 వాహనాలను డిటైన్ చేసి, 21 మంది అనుమానితులను అదుపులోకి తీసుకున్నారు; ఇక్కడ ఒక గంజాయి కేసు, ఒక డ్రంక్ అండ్ డ్రైవ్, 23 ఈ–పెట్టీ కేసులు నమోదయ్యాయి. సికింద్రాబాద్ జోన్‌లో 45 వాహనాలు డిటైన్ కాగా, 2 మైనర్ డ్రైవింగ్, ఒక సి ఓ టి పి ఏ, కేసు నమోదైంది. ఖైరతాబాద్ జోన్‌లో 40 వాహనాలు, జూబ్లీహిల్స్ జోన్‌లో 18 వాహనాలను డిటైన్ చేసి, 23 మంది అనుమానితులను అదుపులోకి తీసుకున్నారు. జూబ్లీహిల్స్‌లో ఒక మైనర్ డ్రైవింగ్, 8 డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదయ్యాయి.

ఈ సందర్భంగా సీపీ వీసీ సజ్జనర్, మాట్లాడుతూ, నేరస్థులు పోలీసుల నిఘా నుంచి తప్పించుకోవడానికి నంబర్ ప్లేట్లను వంచడం, అక్షరాలు కనిపించకుండా చేయడం వంటి చర్యలకు పాల్పడుతున్నారని తెలిపారు. దీనివల్ల వారు తీవ్రమైన నేర కేసుల్లో చిక్కుకునే ప్రమాదం ఉందన్నారు. నంబర్ ప్లేట్లను ఉద్దేశపూర్వకంగా మార్చే వారిపై చీటింగ్, ఫోర్జరీ వంటి క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. రవాణా శాఖ నిబంధనల ప్రకారం నంబర్ ప్లేట్లను స్పష్టంగా ఉంచుకోవాలని, వాహనం నడుపుతూ ఇయర్‌ఫోన్లు ధరించకూడదని, వాహన సంబంధిత ధ్రువపత్రాలను ఎల్లప్పుడూ వెంట ఉంచుకోవాలని సూచించారు. నగరంలో ఎక్కడైనా అనుమానాస్పద వ్యక్తులు, వాహనాలు లేదా వస్తువులు కనిపిస్తే వెంటనే డయల్ 112కు సమాచారం అందించాలని ప్రజలను కోరారు. నగరంలో శాంతిభద్రతల పరిరక్షణకు, నేరాల నియంత్రణకు పౌరులంతా పోలీసులకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

ఈ ఆపరేషన్ కవచ్ తనిఖీల్లో అదనపు సీపీలు ఎం.శ్రీనివాసులు (క్రైమ్స్), తఫ్సీర్ ఇక్బాల్ (లా అండ్ ఆర్డర్), జాయింట్ సీపీ డి.జోయల్ డెవిస్ (ట్రాఫిక్), డీసీపీలు ఆర్.వెంకటేశ్వర్లు, ఎస్. చైతన్య కుమార్, కిరణ్ ఖారే, కె.శిల్పవల్లి, ఎస్.శ్రీనివాస్, జి.రాఘవేందర్ రెడ్డి, ఎ.రమణారెడ్డి, బి.రాజేష్, కె.వెంకటలక్ష్మి, లావణ్య నాయక్ జాదవ్ తదితర ఉన్నతాధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# బీజేపీలో చేరిన బి ఆర్ ఎస్ కార్యకర్త

దండేపల్లి 16/(విజన్ ఆంధ్ర) దండేపల్లి మండలంలోని మే దరిపేట గ్రామానికి చెందిన బి ఆర్ ఎస్ సీనియర్ కార్యకర్త కాంధాల శంకర్ రెడ్డి శుక్రవారం బీజేపీ పార్టీ లో చేరారు,రాష్ట్ర ఉపాధ్యక్షుడు రఘునాథ్ ఆధ్వర్యంలో కండువా కప్పుకున్నారు, ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశంలో బీజేపీ చేస్తున్న అభివృద్ధి పనుల పట్ల, ప్రజలు ఆకర్షితులై బీజేపీ చేరుతున్నారని వాఖ్యనించారు , ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి పతిపాక సంతోష్, ముత్తే అనిల్, సురేష్, జిల్లా బీ సి మోర్చా ఉప అధ్యక్షుడు బోడకుంటి వెంకటేశ్, ఏంబడి సురేందర్, శక్తి కేంద్ర ఇన్చార్జి ముత్తినేని మల్లేశ్, దుమ్మని సత్తయ్య, రమేశ్, సుధాకర్, కిష్టయ్య, దేవేందర్,తదితరులు ,పాల్గొన్నారు,

# నెల్లుట్ల ఎర్రకుంటకు గోదావరి జలాలు

## - 16ఎల్ కాలువ ద్వారా చెరువును నింపే పనులను ప్రారంభించిన సర్పంచ్ నర్సింగ రామకృష్ణ

లింగాల గణపురం అక్టోబర్ 16 (విజన్ ఆంధ్ర) జనగామ జిల్లా లింగాల గణపురం మండలంలో గౌరవ మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి చొరవతో నెల్లుట్ల గ్రామంలోని 16ఎల్ కాలువ ద్వారా ఎర్రకుంట చెరువును గోదావరి జలాలతో నింపే కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ నర్సింగ రామకృష్ణ ప్రారంభించారు. గోదావరి జలాలు చెరువులోకి చేరడంతో ఆయకట్టు రైతులకు సాగునీటి సౌకర్యం మెరుగుపడుతుందని గ్రామస్థులు ఆశాభావం వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ దామెర కావ్య ప్రభాకర్, వార్డు సభ్యుడు బత్తిని వేణు, వీడీసీ చైర్మన్ బత్తిని అశోక్, మాజీ ఎంపీటీసీ మోతె వీరస్వామి, ఎర్రకుంట రైతులు కడకంచి మల్లేష్, రాజ్‌కుమార్, ఉప్పలయ్య, మామిడ్ల అయోధ్య, బర్ల రమేష్, నాయకులు శివాత్రతి ఎలయ్య, చిట్ల తిరుమల రెడ్డి, మాజీ ప్రజాప్రతినిధులు, రైతులు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# బంగారు మైసమ్మ ఆలయంలో మహాచండీ యాగం

బెల్లంపల్లి అక్టోబర్ 16 విజన్ ఆంధ్ర: బెల్లంపల్లి కన్నాల జాతీయ రహదారి సమీపంలో ఉన్న శ్రీ బంగారు మైసమ్మ--పోచమ్మ తల్లి ఆలయంలో శుక్రవారం మహాచండీ యాగాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు, మాజీ కౌన్సిలర్ గెల్లి రాజలింగు యాదవ్ ఆహ్వానం మేరకు నిర్వహించిన ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ నాయకులు పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు.

వేద పండితుల మంత్రోచ్చారణల నడుమ యాగం నిర్వహించారు. బెల్లంపల్లి నియోజకవర్గ ప్రజలు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని, నియోజకవర్గం అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని నాయకులు అమ్మవారిని ప్రార్థించారు.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ దావా స్వాతి, రమేష్ బాబు,



పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు బండి ప్రభాకర్ యాదవ్, అధికార ప్రతినిధి దేవసాని ఆనంద్, జనరల్ సెక్రటరీ దెబ్బటి రమేష్, మాజీ పట్టణ అధ్యక్షుడు కంకటి శ్రీనివాస్, బండి లక్ష్మణ్, పీక లక్ష్మణ్, గెల్లి రమాకాంత్ యాదవ్‌తో పాటు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, భక్తులు పాల్గొన్నారు.

# 57వ డివిజన్‌లో ఘనంగా చండీ హోమం..

## - ముఖ్య అతిథిగా హాజరైన బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు రఘునాథ్ వెర్రబెల్లి

మంచిర్యాల (ప్రతినిధి) అక్టోబర్16 (విజన్ ఆంధ్ర): మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 57వ డివిజన్‌లో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని శుక్రవారం చండీ హోమం అత్యంత భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ ఆధ్యాత్మిక కార్యక్రమానికి బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు రఘునాథ్ వెర్రబెల్లి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో రఘునాథ్ వెర్రబెల్లి తో పాటు కార్పొరేటర్లు ముకేష్ గౌడ్ (57వ డివిజన్), బట్ల సత్యం (28వ డివిజన్), కస్తూరి నాగరాజ్ (12వ డివిజన్) పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు దుర్గామాతను దర్శించుకుని, వేద పండితుల మంత్రోచ్చారణల నడుమ ప్రత్యేక పూజలు, హోమ క్రతువులో పాల్గొన్నారు. అనంతరం పూర్ణాహుతి సమర్పించి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా రఘునాథ్ వెర్రబెల్లి మాట్లాడుతూ.. దుర్గా భవాని అమ్మవారి దివ్య ఆశీస్సులతో లోక కళ్యాణార్థం ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో



వర్ధిల్లాలని ఆకాంక్షించారు. పూజల అనంతరం భక్తులకు ఏర్పాటు చేసిన అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో రఘునాథ్ వెర్రబెల్లి స్వయంగా పాల్గొని ప్రసాదాన్ని వడ్డించారు. ఈ కార్యక్రమంలో శివదుర్గా మండలి కమిటీ సభ్యులు, మహిళలు, యువకులు, స్థానిక ప్రజలు మరియు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ద్వారకలో డిజిటల్ రేషన్ కార్డుల పంపిణీ

దండేపల్లి, అక్టోబర్ 16 (విజన్ ఆంధ్ర) తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన పేదలకు రేషన్ బియ్యం పొందేందుకు వీలుగా ప్రవేశపెట్టిన డిజిటల్ రేషన్ కార్డులను శుక్రవారం మంచిర్యాల జిల్లా దండేపల్లి మండలంలోని ద్వారక గ్రామ పంచాయతీలో పంపిణీ చేశారు. గ్రామ సర్పంచ్ మురిమడుగుల సత్యనారాయణ, ఉపసర్పంచ్ కస్తూరి హారిక వెంకటేష్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యంగా పనిచేస్తామని అన్నారు, ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందేల కృషి చేస్తామని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన పేదలకు రేషన్ బియ్యం అందించేందుకు డిజిటల్ రేషన్ కార్డులను పంపిణీ చేస్తోందని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ కార్డులను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సతీష్,తోట సంగీత,గ్రామస్తులు రాస శ్రీనివాస్,మాల్యాల హరీష్,చందు,జోగినపల్లి రామన్న తదితరులు పాల్గొన్నారు.

# విషాదంలోనూ మానవత్వం చాటిన కుటుంబం..

## - ఇద్దరికి చూపునివ్వనున్న ఇరుముల్ల శ్రీనివాస్ నేత్రాలు

బెల్లంపల్లి అక్టోబర్ 16 విజన్ ఆంధ్ర : ఆప్తుడిని కోల్పోయిన పుట్టెడు దుఃఖంలోనూ, మరో ఇద్దరి జీవితాల్లో వెలుగులు నింపాలనే గొప్ప మనసును చాటుకుంది ఇరుముల్ల శ్రీనివాస్ కుటుంబం.

బెల్లంపల్లి పట్టణం హనుమాన్ బస్తీకి చెందిన ఇరుముల్ల శ్రీనివాస్ (40) అనారోగ్యంతో బెల్లంపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారు. ఆయన మరణంతో కుటుంబంలో విషాదం నెలకొన్నప్పటికీ, నేత్రదానం ద్వారా మరికొందరి జీవితాల్లో వెలుగు నింపాలని కుటుంబ సభ్యులు నిర్ణయించుకున్నారు.

జనహిత సేవా సమితి ప్రచార కార్యదర్శి, నేత్రదాన కమిటీ బాధ్యుడు డోలి సుకుమార్ కుటుంబ సభ్యులకు నేత్రదానంపై అవగాహన కల్పించారు. ఆయన వివరాలతో స్ఫూర్తి పొందిన శ్రీనివాస్ కుటుంబ సభ్యులు నేత్రదానానికి అంగీకరించారు. దీంతో ఎల్వీ ప్రసాద్ ఐ బ్యాంక్ టెక్నీషియన్ ప్రదీప్ బెల్లంపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో శ్రీనివాస్ కార్నియాలను సేకరించారు. ఈ దానం ద్వారా ఇద్దరు అంధులకు చూపు లభించే అవకాశం ఉంది.



ఈ సందర్భంగా జనహిత సేవా సమితి మాట్లాడుతూ, శ్రీనివాస్ మృతి తమను ఎంతగానో కలచివేసిందని అన్నారు. అయినప్పటికీ, విషాద సమయంలోనూ మానవత్వంతో ఆలోచించి నేత్రదానానికి ముందుకొచ్చిన ఆయన కుమారులు ఇరుముల్ల జోషువా, సురేష్, సోదరుడు ఇరుముల్ల శేఖర్‌తో పాటు ఇతర కుటుంబ సభ్యులను అభినందించారు. వారి నిర్ణయం సమాజానికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. మరణానంతరం నేత్రదానం ద్వారా ఇతరులకు చూపునిచ్చే అవకాశం ఉందని, బ్రెయిన్‌డెడ్ అయిన వారి అవయవదానం ద్వారా ప్రాణాపాయ స్థితిలో ఉన్న పలువురిని కాపాడవచ్చని వివరించారు. అలాగే శరీరదానం వైద్య విద్యార్థుల అధ్యయనానికి, భవిష్యత్తులో మెరుగైన వైద్య సేవలు అందించడానికి దోహదపడుతుందని పేర్కొన్నారు. ప్రజలు అపోహలను వీడి నేత్ర, అవయవ, శరీరదానంపై అవగాహన పెంపొందించుకోవాలని పిలుపునిచ్చారు. నేత్రదాన కార్యక్రమానికి సహకరించిన వార్డు కౌన్సిలర్ కొక్కుల రామ్మూర్తి, మాజీ కౌన్సిలర్ చిట్యాల మధు, ఆకుల వేణు, కాంపల్లి విజయకుమార్, డోలి సుకుమార్, ఎల్వీ ప్రసాద్ ఐ బ్యాంక్ టెక్నీషియన్ ప్రదీప్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

నేత్రదానం అనంతరం శ్రీనివాస్ కుటుంబ సభ్యులకు ఎల్వీ ప్రసాద్ ఐ బ్యాంక్ తరఫున ధ్రువీకరణ పత్రాన్ని అందజేశారు.

తన ప్రయాణాన్ని ముగించుకున్న శ్రీనివాస్.. మరో ఇద్దరి జీవితాల్లో చూపు రూపంలో వెలుగులు నింపనున్నారు. ఆయన కుటుంబం తీసుకున్న ఈ నిర్ణయం మానవత్వానికి నిలువెత్తు నిదర్శనం.

# బాధితకుటుంబానికి 2 లక్షల ఇన్సూరెన్స్ చెక్కు అందజేత

జన్నారం, అక్టోబర్ 16 (విజన్ ఆంధ్ర) : మృతి చెం దిన రైతు కుటుంబానికి పీఏ సీఎస్ చైర్మన్ చేతుల మీదుగా రెండు లక్షల ఇన్సూరెన్స్ చెక్కును అంద జేశారు. జన్నారం మండలంలోని పోనకల్ గ్రామాని కి చెందిన సెనిగారపు మహేష్ అనే రైతు పోనకల్ పీఏస్ సీఎస్ ద్వారా ఏడిసిసి బ్యాంకులో క్రాప్ లోన్ తీసుకోవడంతో పాటు అదే బ్యాంకులో ఇన్సూ రె న్స్ పాలసి చేయించుకున్నాడు. దురదృష్టవశాత్తు ఇటీవల అనారోగ్య కారణంగా ఆయన మృతి చెం దడంతో రెండు లక్షల రూపాయల ఇన్సూరెన్స్ మంజూరు అయ్యింది. ఈ సందర్భంగా పీఏ సీఎస్ చైర్మన్ అల్లం రవి, బ్యాంకు మేనేజర్ అశ్విని లు శుక్రవారం రోజున మహేష్ భార్య నిరోశకు రెండు లక్షల చెక్కును అందజేశారు. అనంతరం వారు మా ట్లాడుతూ క్రాప్ లోన్ తోపాటు ఇన్సూరెన్స్ పాలసీ చేయించుకోవడం వల్ల కష్ట కాలంలో అతని కుటుం బానికి ఆర్థిక భరోసా లభించిందని ప్రతి రైతు తప్ప నిసరిగా ఇన్సూరెన్స్ సౌకర్యాన్ని వినియోగించుకో వాలని



సూచించారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు ఫీల్డ్ అసిస్టెంట్ అనిల్, కార్యదర్శి రాజన్న, శ్రీనివాస్, కవిత, వార్డు సభ్యులు మల్లయ్య తదితరులు ఉన్నారు.



## ఆలయ చైర్మన్‌గా తాటిపల్లి ధర్మయ్య నియామకం

భిక్కనూర్, అక్టోబర్ 17 ( విజన్ ఆంధ్ర ): భిక్కనూరు మండలం తిప్పాపూర్ గ్రామంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ చైర్మన్‌గా తాటిపల్లి ధర్మయ్యను నియమించారు. షబ్బీర్ అలీ ఆదేశాల మేరకు ఈ నియామకం చేపట్టినట్లు తెలిసింది. ఆలయ ధర్మకర్తలుగా ఏనుగు బాపురెడ్డి, శామర్తి సత్యనారాయణ, వంగ మల్లేశ్వరి, దుర్గ గౌడ్‌లను నియమించారు. ఆలయ నిర్వహణ ఆధ్యాత్మిక కార్యక్రమాల నిర్వహణలో నూతన కమిటీ కీలక పాత్ర పోషించనుంది. ఈ నియామక కార్యక్రమం పీఏసీఎస్ చైర్మన్ భీమ్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగింది. నూతనంగా నియమితులైన చైర్మన్, ధర్మకర్తలు ఆలయ అభివృద్ధికి, భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు కృషి చేయాలని గ్రామస్తులు ఆకాంక్షిస్తున్నారు.

## దసరా ఏర్పాట్లను పరిశీలించిన భిక్కనూర్ గ్రామ సర్పంచ్, బాల్యాల రేఖ సుదర్శన్



భిక్కనూరు, అక్టోబర్ 16 ( విజన్ ఆంధ్ర ) భిక్కనూరు పట్టణంలో దసరా ఉత్సవాలను పురస్కరించుకుని చేపడుతున్న ఏర్పాట్లను గ్రామ సర్పంచ్ బాల్యాల రేఖ సుదర్శన్ వార్డు సభ్యులతో కలిసి పరిశీలించారు. పండుగ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు చేపడుతున్న ఏర్పాట్లను పరిశీలించివాటిపై సభ్యులతో చర్చించారు. దసరా ఉత్సవాల్లో గ్రామ ప్రజలందరూ ఉత్సాహంగా పాల్గొనేలా ఏర్పాట్లు ఉండాలని వేడుకలు ప్రశాంతమైన వాతావరణంలో జరిగేలా అందరూ సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందని ఈ సందర్భంగా అభిప్రాయపడ్డారు.
ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు సురేష్ గౌడ్, వేణు, రాజు, పంచాక్షరి, చంద్రం, రాంచంద్రం, సాయిలు తదితరులు పాల్గొన్నారు.

## కూకట్‌పల్లిలో బతుకమ్మ వేడుకల్లో కవల పిల్లల సందడి



కూకట్ పల్లి (విజన్ ఆంధ్ర) అక్టోబర్ 17:తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగ వేడుకలు కూకట్‌పల్లి ప్రాంతంలో ఉత్సాహంగా సాగుతున్నాయి. రంగురంగుల పూలతో అందంగా పేర్చిన బతుకమ్మలతో మహిళలు పెద్ద ఎత్తున వేడుకల్లో పాల్గొంటూ సందడి చేస్తున్నారు. సంప్రదాయ దుస్తులు ధరించి, బతుకమ్మ పాటలు పాడుతూ ఆటపాటలతో వేడుకలను వైభవంగా నిర్వహిస్తున్నారు.
తెలంగాణ ఆడపడుచుల ఆత్మీయతకు, ప్రకృతి ఆరాధనకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగ సందర్భంగా కాలనీలు, వీధులు పండుగ శోభను సంతరించుకున్నాయి. మహిళలు ఒకచోట చేరి బతుకమ్మల చుట్టూ తిరుగుతూ పాటలు పాడడంతో కూకట్‌పల్లి ప్రాంతమంతా పండుగ సందడి నెలకొంది. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు అందించాలనే సంకల్పంతో బతుకమ్మ వేడుకలను ఆనందోత్సాహాల మధ్య జరుపుకుంటున్నారు.



## నూతన అధ్యక్షుడికి సన్మానం

వాజేడు,అక్టోబర్16(విజన్ ఆంధ్ర):వాజేడు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా నియమితులైన కాకర్లపూడి విక్రాంత్ ను కాంగ్రెస్ పార్టీ సర్పంచులు శుక్రవారం ఘనంగా సన్మానించి, శుభాకాంక్షలు తెలియజేశారు. కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం నిరంతరం పనిచేయాలని కోరారు. కార్యకర్తలను, ప్రజా ప్రతినిధులను సమన్వయం చేస్తూ పార్టీ అభ్యున్నతి కోసం పనిచేస్తానని విక్రాంత్ అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లు భరత్ కుమార్,విజయబాబు, బాలకృష్ణ,కాక సుమతి స్వరూప,కళ్యాణి, ఉప సర్పంచ్ సుబ్బరాజు, కాంగ్రెస్ పార్టీ నాయకులు లక్ష్మణ్, లక్ష్మయ్య, సుధీర్ తదితరులు పాల్గొన్నారు

# నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య

- పలు ఆలయాల్లో ప్రత్యేక పూజలు..
- అన్నదాన కార్యక్రమాల్లో భాగస్వామ్యం

బెల్లంపల్లి అక్టోబర్ 16 విజన్ ఆంధ్ర: బెల్లంపల్లి పట్టణం, కాసిపేట ప్రాంతాల్లో నిర్వహిస్తున్న దేవీ నవరాత్రి ఉత్సవాల్లో మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య పాల్గొని అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వివిధ ప్రాంతాల్లో నిర్వహించిన అన్నదాన కార్యక్రమాల్లో పాల్గొని భక్తులకు, కార్మికులకు అన్నప్రసాదం పంపిణీ చేశారు.
బెల్లంపల్లి పట్టణంలోని కన్నాల జాతీయ రహదారి సమీపంలో ఉన్న శ్రీ బంగారు మైసమ్మ ఆలయంలో నిర్వహించిన చండీయాగం, హోమ కార్యక్రమంలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు.
అనంతరం పట్టణంలోని హనుమాన్ బస్తీలో శ్రీ భద్రకాళి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో 31వ వార్డులో నిర్వహించిన దుర్గాదేవి అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భక్తులకు స్వయంగా అన్నప్రసాదం వడ్డించారు. బండారి స్రవంతి, ప్రవీణ్ దంపతుల ఆధ్వర్యంలో జరిగిన









ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. భక్తులకు అన్నప్రసాదం పంపిణీ చేశారు.
పట్టణంలోని అశోక్ నగర్‌లో జైహింద్ యూత్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం భక్తులకు అన్నప్రసాదం పంపిణీ చేశారు. కార్యక్రమంలో 26వ వార్డు కౌన్సిలర్ ఇప్ప కుమార్, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు నూనేటి సత్యనారాయణ, యువజన అధ్యక్షుడు సబ్బని అరుణ్ కుమార్, సీనియర్ నాయకులు సుందర్ రావు, కాలాలి నర్సయ్య, మధ్యల గోపి, టీబీజీకేఎస్ నాయకులు శ్రీనివాసరావు, అనుముల సత్యనారాయణ సీనియర్ నాయకులు, బస్తీ వాసులు పాల్గొన్నారు.
అనంతరం కాసిపేట-2 గని ఆవరణలోని శ్రీ మాత మోసమ్మ తల్లి ఆలయంలో దేవీ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా నిర్వహించిన చండీ హోమంలో దుర్గం చిన్నయ్య పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో జరిగిన అన్నదాన కార్యక్రమంలో కార్మికులకు అన్నప్రసాదం పంపిణీ చేసి, వారు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టీబీజీకేఎస్ రాష్ట్ర అధ్యక్షుడు మిర్యాల రాజిరెడ్డి, ఏరియా ఉపాధ్యక్షుడు మేడిపల్లి సంపత్, పిట్ సెక్రటరీ సారంగపాణి, కాసిపేట జడ్పీటీసీ చంద్రయ్య, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు నూనేటి సత్యనారాయణ, టీబీజీకేఎస్ నాయకులు దాసరి శ్రీనివాస్, బడికల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# చౌటకూర్‌లో ఘనంగా అన్నదాన కార్యక్రమం

## - చత్రపతి యువజన సంఘం ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు.. భక్తులకు అన్నప్రసాద కార్యక్రమం



చౌటకూర్: అక్టోబర్ 16 (విజన్ ఆంధ్ర):చౌటకూర్ మండల కేంద్రంలోని శ్రీ శ్రీ అన్నపూర్ణ కాశీ విశ్వేశ్వర ఆలయం వద్ద చత్రపతి యువజన సంఘం ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన పలువురు భక్తులు పాల్గొని అమ్మవారిని దర్శించుకుని అన్నప్రసాదాన్ని స్వీకరించారు. యువజన సంఘం సభ్యుల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం విజయవంతంగా కొనసాగింది.ప్రతి సంవత్సరం ఆనవాయితీగా నిర్వహిస్తున్న ఉత్సవాల్లో భాగంగా ఈ ఏడాది కూడా అమ్మవారికి ప్రత్యేక అలంకరణలు చేసి పూజా కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఆలయంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. భక్తులు అమ్మవారిని దర్శించుకుని తమ కుటుంబాలు సుఖసంతోషాలతో ఉండాలని, గ్రామం అభివృద్ధి చెందాలని ప్రార్థించారు. ఈ సందర్భంగా చౌటకూర్ గ్రామ సర్పంచ్ పార్కల రామ్ రెడ్డి మాట్లాడుతూ, గ్రామంలోని ప్రతి ఒక్కరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని అమ్మవారిని ప్రార్థించినట్లు తెలిపారు. అమ్మవారి ఆశీస్సులతో గ్రామ ప్రజలందరికీ మంచి జరగాలని, రైతులు పండించే పంటలు సమృద్ధిగా పండాలని, ప్రతి కుటుంబంలో సంతోషం వెల్లివిరియాలని ఆకాంక్షించారు.గ్రామ అభివృద్ధితో పాటు ప్రజలందరి సంక్షేమం కోసం ప్రతి ఒక్కరూ ఐకమత్యంతో ముందుకు సాగాలని ఆయన పేర్కొన్నారు. అమ్మవారి ఆశీస్సులు గ్రామ ప్రజలందరిపై ఎల్లప్పుడూ ఉండాలని కోరుకున్నారు. చత్రపతి యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో గ్రామ భక్తులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. భక్తులకు అన్నప్రసాదం అందించడం ద్వారా సేవాభావాన్ని చాటుకున్న యువజన సంఘం సభ్యులను పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలోని గ్రామ సర్పంచ్ రామ్ రెడ్డి, వంశి రెడ్డి, మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, రాజేశ్వర్ గౌడ్, చత్రపతి యువజన సంఘం సభ్యులు, గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు.



## అర్హులైన ప్రతి ఓటరు పేరు జాబితాలో ఉండాలి

### ప్రత్యేక శిబిరాల నిర్వహణను పరిశీలించిన కలెక్టర్ కుమార్ దీపక్

బెల్లంపల్లి అక్టోబర్ 16 విజన్ ఆంధ్ర : ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణలో అర్హులైన ప్రతి ఓటరు వివరాలు జాబితాలో ఉండేలా చర్యలు తీసుకోవాలని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అధికారులకు సూచించారు. శుక్రవారం బెల్లంపల్లి మున్సిపల్ పరిధిలోని 25, 12, 13వ వార్డుల్లో ఉన్న పోలింగ్ కేంద్రాలను మండల తహసీల్దార్ కృష్ణతో కలిసి కలెక్టర్ సందర్శించారు. ఆయా కేంద్రాల్లో నిర్వహిస్తున్న ప్రత్యేక శిబిరాల ప్రక్రియను పరిశీలించారు. ఓటరు జాబితా సవరణలో అర్హులైన ఓటర్ల వివరాలు నమోదు అయ్యేలా చూడాలని సూచించారు. ఈ పర్యటనలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ఎదురుగూడెం, మల్లేపల్లిలో ఆరు నుంచి ఏడు పరిశ్రమలు?

## అనుమతులపై ఆరోపణలు.. కాలుష్యంపై ప్రజల ఆందోళన

## పంటలు, పశువులు, ప్రజారోగ్యంపై ప్రభావాలున్నాయా?

## పీసీబీ తనిఖీలకు డిమాండ్!



కొండాపూర్ విజన్ ఆంధ్ర అక్టోబర్ 16 : పరిశ్రమలు అభివృద్ధికి దోహదపడాలి.. కానీ వాటి నిర్వహణ వల్ల పరిసర గ్రామాల ప్రజలు ఇబ్బందులు ఎదుర్కోవాల్సిన పరిస్థితి రాకూడదు. ఇదే ఇప్పుడు కొండాపూర్ మండల పరిధిలోని ఎదురుగూడెం, మల్లేపల్లి గ్రామాల పరిసరాల్లో ఉన్నట్లు చెబుతున్న టైర్ల పరిశ్రమలపై స్థానికంగా వ్యక్తమవుతున్న ఆందోళనల సారాంశం. ఈ రెండు గ్రామాల పరిసరాల్లో సుమారు ఆరు నుంచి ఏడు టైర్ల పరిశ్రమలు ఉన్నట్లు సమాచారం. వీటిలో కొన్ని పరిశ్రమలకు అవసరమైన అనుమతులు లేవన్న ఆరోపణలు వినిపిస్తుండటంతో పరిశ్రమల నిర్వహణ, కాలుష్య నియంత్రణ చర్యలపై చర్చ మొదలైంది.

పరిశ్రమల నుంచి వెలువడే పొగ, దుర్వాసన వల్ల సమీపంలోని వ్యవసాయ భూములు, నీటి వనరులు, ప్రజల నివాస ప్రాంతాలపై ఎలాంటి ప్రభావం పడుతోంది? పరిశ్రమలు పర్యావరణ నిబంధనలను పాటిస్తున్నాయా? అనుమతుల విషయంలో నిబంధనల ఉల్లంఘన ఏమైనా జరుగుతోందా? అనే అంశాలపై తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి అధికారులు సమగ్ర విచారణ చేపట్టాల్సిన అవసరం ఉందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

అనుమతులు లేకుంటే ఎలా కొనసాగుతున్నాయి?

టైర్ల పరిశ్రమల ఏర్పాటు, నిర్వహణకు అవసరమైన అనుమతులు ఉన్నాయా లేదా అన్నది ఇప్పుడు ప్రధాన ప్రశ్నగా మారింది. తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి నుంచి అవసరమైన అనుమతులు, నిర్వహణ సమ్మతులు పొందారా? పరిశ్రమల్లో ఉపయోగిస్తున్న సాంకేతిక విధానాలకు అనుగుణంగా కాలుష్య నియంత్రణ పరికరాలు ఏర్పాటు చేశారా? వ్యర్థాల నిర్వహణకు సరైన ఏర్పాట్లు ఉన్నాయా? అనే అంశాలను అధికారులు పరిశీలించాలి.

కొన్ని పరిశ్రమలకు అనుమతులు లేవన్న ఆరోపణలపై కేవలం కాగితాల పరిశీలనతో సరిపెట్టకుండా క్షేత్రస్థాయిలో తనిఖీలు నిర్వహించాలని స్థానికులు కోరుతున్నారు. నిబంధనలకు విరుద్ధంగా కార్యకలాపాలు సాగుతున్నట్లు తేలితే బాధ్యులపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

పొగ పంటలపై ప్రభావం చూపితే రైతులకు నష్టమే!

టైర్లను ప్రాసెస్ చేసే విధానాన్ని బట్టి పరిశ్రమల నుంచి వెలువడే ఉద్గారాల స్వభావం మారుతుంది. ముఖ్యంగా పాత టైర్లను అధిక ఉష్ణోగ్రతల వద్ద ప్రాసెస్ చేసే యూనిట్లలో కాలుష్య నియంత్రణ వ్యవస్థలు సక్రమంగా పనిచేయకపోతే హానికర వాయువులు, సూక్ష్మ ధూళి కణాలు వెలువడే అవకాశం ఉంది. ఈ ఉద్గారాలు గాలి ద్వారా సమీపంలోని పంట పొలాలకు చేరితే పంటల ఆకులపై కణాలు పేరుకుపోవడం, మొక్కల ఎదుగుదలపై ప్రభావం పడటం వంటి సమస్యలు తలెత్తవచ్చు. అలాగే పరిశ్రమల వ్యర్థాలు శుద్ధి చేయకుండా నేలలోకి లేదా సాగునీటి వనరుల్లోకి చేరితే వ్యవసాయ భూముల నాణ్యతకు ముప్పు ఏర్పడే అవకాశం ఉంది. పంటల దిగుబడులు, నాణ్యతపై ప్రభావం పడితే రైతులు ఆర్థికంగా నష్టపోయే ప్రమాదం ఉంటుంది. అయితే ఈ ప్రాంతంలో పంటలకు ఇప్పటికే నష్టం జరిగిందని నిర్ధారించే శాస్త్రీయ నివేదికలు లేనందున, అధికారులు పంట పొలాలు, నేల, నీటి నమూనాలను పరీక్షించి వాస్తవ పరిస్థితులను వెల్లడించాల్సి ఉంది.

ప్రజల ఆరోగ్యంపై ఆందోళన

పరిశ్రమల నుంచి వెలువడే పొగ, దుర్వాసన, సూక్ష్మ కణాలు నివాస ప్రాంతాలకు చేరితే ప్రజలకు అసౌకర్యం కలగవచ్చు. కాలుష్య స్థాయి, దానికి గురయ్యే వ్యవధిని బట్టి కళ్లలో మంట, గొంతులో చికాకు, దగ్గు, శ్వాస సంబంధిత ఇబ్బందులు వంటి సమస్యలు తలెత్తే అవకాశం ఉంది.

పరిశ్రమల సమీపంలో నివసించే కుటుంబాలు ఇలాంటి సమస్యలు ఎదుర్కొంటున్నాయా? గాలి నాణ్యత నిర్దేశిత ప్రమాణాల్లో ఉందా? అనే అంశాలను వైద్య ఆరోగ్య శాఖ, కాలుష్య నియంత్రణ మండలి అధికారులు సంయుక్తంగా పరిశీలించాలని స్థానికులు కోరుతున్నారు. ప్రజల ఆరోగ్యానికి సంబంధించిన అంశాలను నిర్లక్ష్యం చేయకుండా ముందస్తు చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉందని పేర్కొంటున్నారు.

మూగజీవులకూ ముప్పు పొంచి ఉన్న ప్రమాదం.

ఎదురుగూడెం, మల్లేపల్లి పరిసరాల్లోని పశువులు పొలాల్లో మేత మేయడం, స్థానిక నీటి వనరులపై ఆధారపడటం సాధారణం. పరిశ్రమల వ్యర్థాలు లేదా హానికర పదార్థాలు మేత, నీటిలోకి చేరితే పశువుల ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం పడే ప్రమాదం ఉంది.

ఈ నేపథ్యంలో పరిశ్రమల సమీపంలోని చెరువులు, బోర్లు, సాగునీటి కాలువలు, పశువులు మేత మేసే ప్రాంతాలను పరిశీలించాలి. అవసరమైతే నీటి నమూనాలు, మేత నమూనాలను ప్రయోగశాలలకు పంపించి పరీక్షలు నిర్వహించాలి. పశువుల ఆరోగ్యంపై అనుమానాలు ఉంటే పశుసంవర్ధక శాఖ అధికారులు కూడా స్పందించాలని స్థానికులు కోరుతున్నారు.

పీసీబీ అధికారులు స్పందించేది ఎప్పుడు?

పరిశ్రమల అనుమతులు, పొగ వెలువడే విధానం, కాలుష్య నియంత్రణ పరికరాల పనితీరు, వ్యర్థాల నిల్వ, పారవేత పద్ధతులపై తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి అధికారులు తనిఖీలు నిర్వహించాల్సిన అవసరం ఉంది. పరిశ్రమల చుట్టుపక్కల గాలి నాణ్యతను పరీక్షించడంతో పాటు, సమీపంలోని పంట పొలాలు, నీటి వనరుల నుంచి నమూనాలు సేకరించి నివేదికలు రూపొందించాలి.

నిబంధనల ఉల్లంఘనలు బయటపడితే చట్టప్రకారం చర్యలు తీసుకోవాలి. మరోవైపు పరిశ్రమలు అవసరమైన అనుమతులతో నిబంధనలకు అనుగుణంగా పనిచేస్తున్నట్లయితే ఆ విషయాన్ని కూడా అధికారులు స్పష్టం చేయాలి. దీంతో ప్రజల్లో నెలకొన్న అనుమానాలకు తెరపడటంతో పాటు, వాస్తవ పరిస్థితులు వెలుగులోకి వచ్చే అవకాశం ఉంటుంది.

అభివృద్ధి పేరుతో పర్యావరణానికి నష్టం జరగకూడదు!

పరిశ్రమల ఏర్పాటుతో ఉపాధి అవకాశాలు పెరగడం ఎంత ముఖ్యమో, ప్రజల ఆరోగ్యం, రైతుల జీవనాధారం, పర్యావరణ పరిరక్షణ కూడా అంతే ముఖ్యం. ఎదురుగూడెం, మల్లేపల్లి గ్రామాల పరిసరాల్లోని టైర్ల పరిశ్రమలపై వస్తున్న ఆరోపణలను అధికారులు తేలికగా తీసుకోకుండా సమగ్ర విచారణ చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

అనుమతుల వివరాలను బహిర్గతం చేయాలి.. కాలుష్య స్థాయిని పరీక్షించాలి.. పంటలు, నీటి వనరులు, ప్రజారోగ్యంపై ప్రభావాలను పరిశీలించాలి. ఆరోపణల్లో వాస్తవాలుంటే బాధ్యులపై చర్యలు తీసుకోవాలి. ప్రజల ఆందోళనలకు సమాధానం చెప్పాల్సిన బాధ్యత సంబంధిత అధికారులపై ఉంది.

కొండాపూర్ విజన్ ఆంధ్ర రిపోర్టర్ శేఖర్




## గవర్నర్ కోటలో ఈరవత్రి అనిల్ కు ఎమ్మెల్సీ ఇవ్వాలని డిమాండ్ చేశారు

**- నగర పద్మశాలి సంఘం**

నిజామాబాద్ అక్టోబర్ 16:( విజన్ ఆంధ్ర ) గవర్నర్ కోటలో ఈరవత్రి అనిల్ ను తెలంగాణ శాసన మండలి సభ్యుడిగా నామినేట్ చేయాలని నిజామాబాద్ నగర పద్మశాలి సంఘం అధ్యక్షుడు దత్తాద్రి కోరారు. ఈ మేరకు నిజామాబాద్ ప్రెస్ క్లబ్లో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. చేనేత కార్మికుల హక్కుల కోసం, గల్ఫ్ బాధితుల కోసం పోరాడిన వ్యక్తి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సత్యపాల్, రవి కుమార్, రాజేంధర్, భూమేష్ తదితరులు పాల్గొన్నారు.

## వినయ్ కుమార్ రెడ్డిని కలిసిన జి జి నడుకుడా గ్రామ శ్రీ శ్రీ అగ్గి మల్లన్న దేవస్థాన కమిటీ సభ్యులు

ఆర్మూర్ నిజామాబాద్ జిల్లా అక్టోబర్ 16 (విజన్ ఆంధ్ర): ఆర్మూర్ నియోజకవర్గ డొంకేశ్వర్ మండలంలోని జి జి నడుకుడా గ్రామ సర్పంచ్ సంజీవ్ గారి తో కలిసి శ్రీ అగ్గి మల్లన్న దేవస్థాన కమిటీ సభ్యులు వినయ్ కుమార్ రెడ్డి గారికి వారి గ్రామంలో దేవాలయ నిర్మాణానికి 80 లక్షల రూపాయలతో గ్రామస్తులు అందరు కలిసి చందాలు వేసుకొని నిర్మించినామని ఇంకా దేవాలయం పూర్తి కానందున అలాగే ప్రహరీ గోడ నిమిత్తం ప్రభుత్వం తరపున నిధులు సాయం చేయమని అర్జించి వినతి. పత్రం సమర్పించిన గ్రామ కమిటీ సభ్యులు వారి దేవస్థాన కమిటీ సభ్యులు. అభ్యర్థనను స్పందించిన ఆర్మూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ పొద్దుటూరి వినయ్ కుమార్ రెడ్డి గారు ప్రభుత్వం తరపున తప్పకుండా ఐదు లక్షల రూపాయలు నిధులు మంజూరు చేయిస్తానని కమిటీ సభ్యులకు హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో జి జి నడుకుడా గ్రామ సర్పంచ్ సంజీవ్ గారు. శ్రీ శ్రీ అగ్గి మల్లన్న దేవస్థాన కమిటీ సభ్యులు. మిన్న నరసింహారెడ్డి గారు సిహెచ్ వెంకటేష్ గౌడ్ గారు కొట్టం చిన్న రెడ్డి గారు మేకల నరేష్ గారు తదితరులు పాల్గొన్నారు.

### మహబూబ్‌నగర్ జిల్లాలో రెండు

## కొత్త బార్లకు లక్కీడ్రా ద్వారా ఎంపిక

**మహబూబ్‌నగర్ నగరపాలక సంస్థ, దేవరకద్ర మున్సిపాలిటీలో బార్ల ఏర్పాటుకు డ్రా**

మహబూబ్‌నగర్ : రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా 41 బార్ల ఏర్పాటుకు నోటిఫికేషన్ జారీ చేయగా, దరఖాస్తుల స్వీకరణ గడువు ఈ నెల 12వ తేదీతో ముగిసింది. ఒక్కో దరఖాస్తుకు రూ.లక్ష చొప్పున నాన్-రిఫండబుల్ ఫీజును దరఖాస్తుదారులు చెల్లించారు. ఇందులో భాగంగా మహబూబ్‌నగర్ జిల్లాకు రెండు కొత్త బార్లు కేటాయించారు.

ఈ రెండు బార్ల ఏర్పాటుకు శుక్రవారం జిల్లా కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా లక్కీ డ్రా నిర్వహించి ఎంపిక ప్రక్రియను పూర్తి చేశారు. మహబూబ్‌నగర్ నగరపాలక సంస్థ పరిధిలోని బార్‌కు సంబంధించి మొత్తం 78 దరఖాస్తులు, దేవరకద్ర మున్సిపాలిటీ పరిధిలోని బార్‌కు 90 దరఖాస్తులు అందాయి. లక్కీ డ్రా ద్వారా మహబూబ్‌నగర్ నగరపాలక సంస్థ పరిధిలో బార్ ఏర్పాటుకు టోకెన్ నంబర్ 34 కలిగిన కొంగు రాజయ్య ఎంపికయ్యారు. దేవరకద్ర మున్సిపాలిటీ పరిధిలో బార్ ఏర్పాటుకు టోకెన్ నంబర్ 53 కలిగిన జంగ నగేష్ ఎంపికయ్యారు. ప్రభుత్వం నిర్ణయించిన వార్షిక లైసెన్స్ ఫీజు ప్రకారం మహబూబ్‌నగర్ నగరపాలక సంస్థ పరిధిలోని బార్‌కు రూ.40 లక్షలు, దేవరకద్ర మున్సిపాలిటీ పరిధిలోని బార్‌కు రూ.32 లక్షలుగా నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.ఎల్. బి హరిప్రియ,అసిస్టెంట్ కలెక్టర్ అండర్ ట్రైనీ సాయి శివాని, ఎక్సైజ్ అసిస్టెంట్ కమిషనర్ జి.శ్రీనివాస్, జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# మహబూబ్‌నగర్ కలెక్టరేట్‌లో ఘనంగా ఏడో రోజు బతుకమ్మ సంబరాలు

## సంప్రదాయ ఆటపాటలతో సందడి చేసిన మహిళా ఉద్యోగినులు

మహబూబ్‌నగర్ : మహబూబ్‌నగర్ కలెక్టరేట్ కార్యాలయ ఆవరణలో శుక్రవారం ఏడో రోజు బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా, దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డితో కలిసి పూజా కార్యక్రమాల్లో పాల్గొని వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా బీసీ సంక్షేమం, మైనారిటీ సంక్షేమం, గిరిజన సంక్షేమం, రెవెన్యూ, కార్మిక, పరిశ్రమలు, షెడ్యూల్డ్ కులాల సహకార శాఖలకు చెందిన మహిళా ఉద్యోగినులు వివిధ రకాల రంగురంగుల పూలతో బతుకమ్మలను అందంగా పేర్చి వేడుకల్లో పాల్గొన్నారు. బతుకమ్మల చుట్టూ చేరి సంప్రదాయ పాటలు పాడుతూ, ఆటలాడుతూ సందడి చేశారు. మహిళల ఆటపాటలతో కలెక్టరేట్ ప్రాంగణం పండుగ శోభను సంతరించుకుంది.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా మాట్లాడుతూ, తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను మహిళా ఉద్యోగినులు సంప్రదాయబద్ధంగా, ఉత్సాహంగా జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు. ప్రకృతిని ఆరాధిస్తూ, పూలను పూజించే బతుకమ్మ పండుగ తెలంగాణ ప్రజల జీవన విధానంలో ప్రత్యేక స్థానం కలిగి ఉందని పేర్కొన్నారు. బతుకమ్మ, దసరా పండుగలను ఉద్యోగులందరూ తమ కుటుంబ సభ్యులతో కలిసి ఆనందోత్సాహాల మధ్య జరుపుకోవాలని ఆకాంక్షించారు. ప్రతి కుటుంబంలో ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు వెల్లివిరియాలని, అందరికీ భగవంతుని ఆశీస్సులు లభించాలని కోరుకున్నారు. విధి నిర్వహణతో పాటు కుటుంబానికి కూడా తగిన సమయం కేటాయిస్తూ పండుగలను ఆనందంగా జరుపుకోవాలని సూచించారు.

ఈ సందర్భంగా కలెక్టరేట్‌లోని అన్ని శాఖల అధికారులు, ఉద్యోగులకు తన తరపున, తన కుటుంబం తరపున, కలెక్టరేట్ తరపున బతుకమ్మ, దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా ప్రజలందరూ పండుగలను సంతోషంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.ఎల్.బి. హరిప్రియ, అసిస్టెంట్ కలెక్టర్ (అండర్ ట్రైనీ) సాయి శివాని, జిల్లా రెవెన్యూ అధికారి ఎ. నిర్మల, వివిధ శాఖల జిల్లా అధికారులు, మహిళా ఉద్యోగినులు తదితరులు పాల్గొన్నారు.

# ఇండియా కూటమి రాహుల్ గాంధీ ఆరోపణ అర్ధరహిత్యం

**--ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్వర్ పై ఆరోపణలు మానుకోవాలి**

**--ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడు చంటి ప్రభు**



సంగారెడ్డి డెస్క్ విజన్ ఆంధ్ర అక్టోబర్ 16 : ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్వర్ పై ఇండియా కూటమి తప్పుడు ఆరోపణలు అర్ధరహితమైనవని సంగారెడ్డి జిల్లా ఎస్సీ మోర్చా అధ్యక్షులు చంటి ప్రభు పేర్కొన్నారు. శుక్రవారం జోగిపేట పట్టణంలో ఉన్న సహకార సంఘం ఆవరణలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ,

సర్ పై ఆరోపణలు చేయడం అవివేకమే అవుతుందని విమర్శించారు.దేశంలో మోడీకి ప్రజల్లో పెరుగుతున్న ఆదరణ చూడలేకనే సర్ ప్రక్రియను ఇండియా కూటమి ముందేసుకుంటున్నారు. సర్ పై తప్పుడు ప్రచారం చేసేందుకు ఓట్లు తొలగిస్తున్నట్లు ప్రచారం చేస్తుందన్నారు. మోడీ పాలనలో ప్రజలు ఆనందంగా ఉండటాన్ని జీర్ణించుకోలేని ఇండియా కూటమి చిచ్చు పెట్టేందుకు పథకం రచించుతున్నట్లు విమర్శించారు. అవినీతి మచ్చలేని నాయకుడిగా ఎదుగుతున్న మోడీని బదునాం చేసేందుకు కుట్రలు చేస్తున్నట్లు విమర్శించారు. బిజెపి వైపు ప్రజలు ఉన్నారని చెప్పడానికి ఇటీవల నాలుగు రాష్ట్రాలలో జరిగిన ఎన్నికల ఫలితాలే నిదర్శనమన్నారు. ఓటమిని జీర్ణించుకోలేని ఇండియా కూటమి చీఫ్ ఎన్నికల అధికారిని తొలగించాలనటం విడ్డురమ్మన్నారు. రాహుల్ గాంధీ రాజ్యాంగ పుస్తకం చేతిలో పట్టుకొని అత్యున్నతమైన న్యాయస్థానాన్ని ముట్టడించే ప్రయత్నం చేయడం సిగ్గుమాలిన చర్యగా అభివర్ణించారు. ఆయనకు రాజ్యాగపై ఏ మేరకు అవగాహన ఉందో స్పష్టమైందన్నారు. సవరణ ప్రక్రియ 2002లో కాంగ్రెస్ హయాంలో జరిగిందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా నాయకులు పల్వట్ల జగదీశ్వర్ ఆర్ ప్రభాకర్ గౌడ్, గాజుల నవీన్, బాజీ కౌన్సిలర్ గాజుల అనిల్, ప్రభాస్, కడల రాములు, నవాబు గారి భూమయ్య, తదితరులు పాల్గొన్నారు.

# బాల వికాస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మినరల్ వాటర్ ప్లాంట్ ప్రారంభించిన గ్రామ సర్పంచ్ ఆర్. వీరమ్మ

**- ముఖ్య అతిగా పాల్గొన్న సీఐ రేణుక రెడ్డి**

**- గ్రామ ప్రజల మన్ననలు పొందుతున్న సర్పంచ్ ఆర్.వీరమ్మ**

మెదక్ /రేగోడ్ అక్టోబర్ 16(విజన్ ఆంధ్ర ): రేగోడ్ మండల కేంద్రంలోని జగిర్యాల గ్రామంలో శుక్రవారం బాల వికాస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వాటర్ మినరల్ ప్లాంట్ ను గ్రామ సర్పంచ్ ర్యాకల వీరమ్మ చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ వీరమ్మ మాట్లాడుతు గ్రామ ప్రజలకు స్వచ్ఛమైన నీటిని అందించాలనే ఉద్దేశ్యంతో బాల వికాస్ ఫౌండేషన్ వారి సహకారంతో ప్రారంభించినట్లు తెలిపారు.రానున్న రోజుల్లో గ్రామ ప్రజల సహకారంతో అన్ని విధాలా అభివృద్ధి చేసి ఉత్తమ గ్రామ పంచాయతీ దిశగా ముందుకు వెళ్తామని అన్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అల్లాదుర్గ్ సిఐ రేణుక రెడ్డి పాల్గొన్నారు.వారు మాట్లాడుతూ గ్రామ ప్రజలు శాంతిభద్రతలకు సహకరించి మండలంలో గ్రామానికి మంచి పేరు వచ్చేవిదంగా ప్రతి ఒక్కరు నడుచుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో బాల వికాస్ సంస్థ మేనేజర్ మధు సుధాన్ కోఆర్డినేటర్ బాల మోహన్ రెడ్డి ,ప్రసూన రెడ్డి,పీసీసీ సభ్యులు మున్నూరు కిషన్, మండల పార్టీ అధ్యక్షులు దిగంబర్ రావు, ఎస్ఐ పోచయ్య,రేగోడు మండల సర్పంచ్ ఫోరం అధ్యక్షులు పర్వీన్ చోటుమియా,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మన్నే భాస్కర్, ఏయంసి డైరెక్టర్ శ్రీధర్ గుప్తా,గ్రామ కార్యదర్శి పాషా ,మాజీ సర్పంచ్ రాములు,గ్రామ ఉపసర్పంచ్ బోయిని రమేష్,వార్డు మెంబర్లు సుంకే బస్వరాజ్ ,హమీద్,గ్రామ యువకులు,మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# నవరాత్రి ఉత్సవాల్లో బిజెపి రాష్ట్రనాయకులు



గండీడ్ మండలం సెప్టెంబర్ 16 (విజన్ ఆంధ్ర) : గండీడ్ మండలం వెన్నాచెడు గ్రామం వాస్తవ్యులు మన ప్రియతమ నేత బిజెపి రాష్ట్ర నాయకులు సేవారత్న డాక్టర్ వెన్న ఈశ్వరప్ప సార్ గారిని వివేకానంద ఛత్రపతి శివాజీ యువజన సంఘ సభ్యులు వెన్నచెడు గ్రామంలో కలవడం జరిగింది.

మన స్వగ్రామంలో జరుగుతున్న దేవి శరత్ నవరాత్రి ఉత్సవాల్లో అమ్మవారిని ప్రతిష్ఠాపన మరియు వేడుకల కోసం మేము అడగంగానే ఏమాత్రం ఆలోచించకుండా సార్ గారు వెంటనే స్పందించి15,000/ ఆర్థిక సహాయాన్ని అందజేశారు.

యువత చేస్తున్న సత్కార్యాలకు ధార్మిక కార్యక్రమాలకు సార్ గారు ఎప్పుడు ముందుండి ఇస్తున్న అండదండలు మనలో ఎంతో ఉత్సాహాన్ని నింపుతున్నాయి. సంస్కృతి సాంప్రదాయాలతో, ఇలాంటి కుల మతాల వివక్షత లేకుండా, అందరి యొక్క అండదండలతో నవరాత్రి ఉత్సవాలు జరుపుకోవాలని కోరారు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా యువత కలిసి కలిసిమెలిసి ఉత్సవాలు జరుపుకోవాలని మనస్ఫూర్తిగా అమ్మవారిని కోరారు

మన గ్రామంలో ఎల్నినో ప్రభావం రాకముందే, సేవా హృదయంతో ప్రజలకు నాలుగు బో ర్లు, మోటారు పంపులు ఏర్పాటు చేసి ప్రజల యొక్క దాహార్తి తీర్చిన గొప్ప మహానుభావుడు మన వెన్న ఈశ్వరప్ప సార్ గారు. ప్రజలంతా ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని అమ్మవారిని కోరారు

# పద్మానగర్‌లో సంప్రదాయబద్ధంగా బతుకమ్మ సంబరాలు!

- భాగ్యలక్ష్మి నిలయంలో వైభవంగా వేడుకలు
- ఉత్సాహంగా పాల్గొన్న స్థానిక ఆడపడుచులు

కుత్బుల్లాపూర్, అక్టోబర్ 16 (విజన్ ఆంధ్ర) : తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను పద్మానగర్‌లో మహిళలు ఘనంగా జరుపుకున్నారు. పద్మానగర్ ఫేజ్–2లోని రోడ్ నంబర్లు 20, 5 పరిధిలో ఉన్న భాగ్యలక్ష్మి నిలయంలో భాగ్యలక్ష్మి ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలు వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక మహిళలు సంప్రదాయ దుస్తులు ధరించి, బతుకమ్మలను అందంగా అలంకరించి వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. పండుగ వాతావరణం ఆహ్లాదకరంగా మారగా, మహిళల సందడి మధ్య సంబరాలు ఆనందోత్సాహాలతో సాగాయి. తెలంగాణ ఆడపడుచుల ఆత్మీయతకు, సంప్రదాయాల పట్ల వారికున్న అభిమానానికి ఈ వేడుకలు ప్రతీకగా నిలిచాయి. ఈ కార్యక్రమంలో భాగ్యలక్ష్మి, తేజస్విని, తనశ్వి, అంబిక, సంయుక్త, సంజన, మహెక్, ఝాన్సీ, గౌతమి, సరిత, తేజు, జాన్సు, ఆశ, జ్యోతి తదితరులు పాల్గొన్నారు. అందరూ కలిసి బతుకమ్మ పండుగను సంప్రదాయబద్ధంగా, సంతోషంగా జరుపుకున్నారు.



# వినయ్ కుమార్ రెడ్డి గారిని కలిసిన జి జి నడుకుడా గ్రామ శ్రీ శ్రీ అగ్గి మల్లన్న దేవస్థాన కమిటీ సభ్యులు.

ఆర్మూర్ నిజామాబాద్ జిల్లా అక్టోబర్ 16 (విజన్ ఆంధ్ర) : ఆర్మూర్ నియోజకవర్గ డొంకేశ్వర్ మండలంలోని జి జి నడుకుడ గ్రామ సర్పంచ్ సంజీవ్ గారి తో కలిసి శ్రీ అగ్గి మల్లన్న దేవస్థాన కమిటీ సభ్యులు

వినయ్ కుమార్ రెడ్డి గారికి వారి గ్రామంలో దేవాలయ నిర్మాణానికి 80 లక్షల రూపాయలతో గ్రామస్తులు అందరు కలిసి చందాలు వేసుకొని నిర్మించినామని ఇంకా దేవాలయం పూర్తి కానందున అలాగే ప్రహరీ గోడ నిమిత్తం ప్రభుత్వం తరపున నిధులు సాయం చేయమని అర్జించి వినతి. పత్రం సమర్పించిన గ్రామ కమిటీ సభ్యులు వారి దేవస్థాన కమిటీ సభ్యులు.

అభ్యర్థనను స్పందించిన ఆర్మూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి పొద్దుటూరి వినయ్ కుమార్ రెడ్డి గారు ప్రభుత్వం తరపున తప్పకుండా ఐదు లక్షల రూపాయలు నిధులు మంజూరు చేయిస్తానని కమిటీ సభ్యులకు హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో జి జి నడుకుడా గ్రామ సర్పంచ్ సంజీవ్ గారు. శ్రీ శ్రీ అగ్గి మల్లన్న దేవస్థాన కమిటీ సభ్యులు. మిన్క నరసింహారెడ్డి గారు సిహెచ్ వెంకటేష్ గౌడ్ గారు కొట్టం చిన్న రెడ్డి గారు మేకల నరేష్ గారు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్మూర్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కోర్టు మంజూరు పట్ల హర్షం.

ఆర్మూర్ నిజామాబాద్ జిల్లా అక్టోబర్ 16 ( విజన్ ఆంధ్ర) : తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కొత్తగా 200 కోర్టులను మంజూరు చేస్తూ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం స్థానిక ప్రజలకు ఎంతో ఉరటనిస్తుంది ఈ ప్రక్రియలో భాగంగా నిజామాబాద్ జిల్లా కేంద్రానికి నాలుగు ఆర్మూర్ కు ఒక కోర్టు మంజూరు కావడం పట్ల ఆర్మూర్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు కుదురుపాక ప్రవీణ్ చందర్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్మూర్ లో కోర్టు ఏర్పాటు కావడం వల్ల స్థానిక ప్రజలకు న్యాయ సేవలు మరింత చేరువవుతాయని సృష్టించేశారు ఇప్పటి వరకు న్యాయపరమైన పనుల కోసం జిల్లా కేంద్రానికి లేదా ఇతర దూర ప్రాంతాలకు వెళ్లాల్సి వచ్చేదని ఇకపై ఆ ఇబ్బందులు తొలగిపోతాయన్నారు దీనివల్ల ప్రజలకు ప్రయాణ ఖర్చులతో పాటు విలువైన సమయం కూడా ఆద అవుతుందని తెలిపారు.

కక్షిదారులు సాక్షులు న్యాయవాదులు విచారణలకు హాజరు కావడం మరింత సులభతరం అవుతుందని ప్రవీణ్ చందర్ పేర్కొన్నారు ముఖ్యంగా ఆర్మూర్ తో పాటు పరిసర గ్రామాల ప్రజలకు సత్వర న్యాయం అందేందుకు ఈ నిర్ణయం దోహదపడుతుందని అన్నారు. స్థానిక న్యాయవాదులకు వృత్తిపరమైన అవకాశాలు మెరుగవడంతో పాటు కోర్టు కార్యకలాపాల ద్వారా స్థానిక వ్యాపారాలు కూడా అభివృద్ధి చెందే అవకాశం ఉందని అభిప్రాయపడ్డారు. ప్రభుత్వం తక్షణమే తగిన మౌలిక సదుపాయాలు కల్పించి అవసరమైన సిబ్బంది న్యాయమూర్తులను నియమించి కోర్టును పూర్తిస్థాయిలో అందుబాటులోకి తీసుకురావాలని ఆయన ఆకాంక్షించారు.

# కన్నుల పండువగా బతుకమ్మ సంబరాలు

-ఒకే రకమైన చీరకట్టులో మహిళల ఆటపాటలు..



భిక్కనూరు, అక్టోబర్ 16 ( విజన్ ఆంధ్ర ) భిక్కనూరు మండలం పెద్దమల్లారెడ్డి గ్రామంలో బతుకమ్మ పండుగ వేడుకలు కన్నుల పండుగగా జరిగాయి. గ్రామానికి చెందిన మహిళా సభ్యులు ఐకమత్యానికి ప్రతీకగా నిలుస్తూ ఒకే రకమైన చీరకట్టులో బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్నారు. రంగురంగుల పూలతో బతుకమ్మలను అందంగా పేర్చి, సంప్రదాయబద్ధంగా బతుకమ్మ ఆడుతూ పాటలు పాడుతూ సందడి చేశారు.

ఒకే రకమైన వస్త్రధారణలో మహిళలంతా కలిసి బతుకమ్మ ఆడటంతో పండుగ ప్రాంగణం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. మహిళల ఆటపాటలు, ఉత్సాహం, ఆనందోత్సాహాలతో గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను మహిళలు ఐకమత్యంతో నిర్వహించుకోవడం విశేషంగా నిలిచింది.

ఈ వేడుకలు గ్రామ ప్రజలకు ఆహ్లాదాన్ని పంచడంతో పాటు మహిళల మధ్య ఐక్యత, సోదరభావాన్ని చాటిచెప్పాయి. సంప్రదాయాల పరిరక్షణలో భాగంగా మహిళలు ఉత్సాహంగా పాల్గొని బతుకమ్మ సంబరాలను విజయవంతం చేశారు.

## ఈ నెల 26న,కుంరం సూరు వర్ధంతి వేడుకలకు,ఆదిమా గిరిజనుల సేవాసంఘం పిలుపు

లింగాపూర్ అక్టోబర్ 16(విజన్ ఆంధ్ర )లింగాపూర్ మండల కేంద్రంలోని రావునూర్ గ్రామంలో కుంరం సూరు వర్ధంతి వేడుకలకు ఆదివాసి గిరిజనులంతరలి రావాలని పిలిపిచ్చారు. గౌరవ అధ్యక్షులు,ఆత్రం,రాజు,ఉమ్మడి మండలాల అధ్యక్షులు,ఆత్రం బాపూరావు,ఉమ్మడి మండలాల ప్రధాన కార్యదర్శి,ఆత్రం,భీంరావు,ఉపాధ్యక్షులు,కొడప,భీంరావు,రావునూర్ గ్రామంలో కుంరం సూరు,ఆదిమా గిరిజనుల సేవా సంఘం నూతన కమిటీశుక్రవారం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కమిటీ ద్వారా నిర్ణయంతో పాటు వివిధ కార్యాలయంలో కుంరం సూరు చిత్ర పటానికి బహు కరించిఅధికారులను శాలవతో సన్మానించారు. ఆదిమా గురుజనులు పెద సంఖ్య లో ప్రజలు తరలి రావాలని ఆదిమా గిరిజన కొలం సేవా సంఘం గౌరవ అధ్యక్షులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమ లో జైనూర్ సిర్పూర్,లింగాపూర్,ఆత్రం,రాజు, ఆత్రం,భీంరావ్, రావునూర్, గ్రామ పటేల్,ఆత్రం,బాపూరావ్,ఆత్రం భీంరావు,సిడం, తుక్కారం,కొడప భీంరావు,సిడం,లక్ష్మణ్,ఆత్రం గుండారవు,ఆత్రం అనిగా,గ్రామస్తులు పాల్గొన్నారు.

## భక్తి ప్రపత్తులతో దుర్గామాతకు పూజలు

భిక్నూర్, అక్టోబర్ 16, విజన్ ఆంధ్ర : భిక్నూర్ మండలంలోని కాచాపూర్ గ్రామంలో దుర్గామాతకు ఘనంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారు సరస్వతీ దేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. అనంతరం ఆలయ పూజారి పూజా కార్యక్రమాలను నిర్వహించారు.

ఈ ఉత్సవాల్లో భాగంగా అన్నపూర్ణ హోమం, చండీ హోమాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. మహిళలు భక్తిశ్రద్ధలతో సామూహిక కుంకుమార్చన చేశారు.

ఈ కార్యక్రమంలో శారద, శ్రావ్య, శ్రీకృతి, మసన్నపేట లత తదితరులు పాల్గొన్నారు.



# బోడుప్పల్ డివిజన్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా పక్కీర్ హరినాథ్ రెడ్డి

## - నియామక పత్రం అందజేసిన డీసీసీ అధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్



బోడుప్పల్, అక్టోబర్ 16 (విజన్ ఆంధ్ర ప్రతినిధి): బోడుప్పల్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా పక్కీర్ హరినాథ్ రెడ్డి నియమితులయ్యారు. మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్ ఆయనకు నియామక పత్రాన్ని అందజేశారు. తనపై నమ్మకంతో ఈ బాధ్యతలు అప్పగించిన డీసీసీ అధ్యక్షుడు తోటకూర జంగయ్య యాదవ్, మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్, మాజీ అధ్యక్షుడు పోగుల నరసింహారెడ్డి, మేడ్చల్ జిల్లా బి బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్, 11వ డివిజన్ అధ్యక్షుడు బొమ్మకు కళ్యాణ్ కుమార్ లకు హరినాథ్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. తన నియామకానికి సహకరించిన మాజీ కార్పొరేటర్లు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు, మిత్రులు, శ్రేయోభిలాషులకు ధన్యవాదాలు తెలియజేశారు. తనకు అప్పగించిన బాధ్యతలను సమర్థంగా నిర్వహిస్తూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని హరినాథ్ రెడ్డి పేర్కొన్నారు.

# ఇంటింటికీ ఇంకుడు గుంతలు నిర్మించడమే లక్ష్యం

## - పైలట్ గ్రామంగా ఉప్పరగూడెం ఎంపిక.. నెల రోజుల్లో పనులు పూర్తి చేయాలని అధికారుల ఆదేశం

చౌటకూర్, అక్టోబర్ 16 (విజన్ ఆంధ్ర):- సంగారెడ్డి జిల్లా చౌటకూర్ మండలంలో ప్రతి ఇంటికీ ఇంకుడు గుంతలు నిర్మించి వర్షపు నీటిని భూగర్భంలోకి ఇంకేలా చర్యలు చేపట్టాలని అధికారులు నిర్ణయించారు. ఇందులో భాగంగా మండలంలోని ఉప్పరగూడెం గ్రామపంచాయతీని పైలట్ గ్రామంగా ఎంపిక చేశారు. గ్రామంలో ఇంటింటికీ ఇంకుడు గుంతల నిర్మాణాన్ని వంద శాతం పూర్తి చేయడమే లక్ష్యంగా అధికారులు కార్యాచరణ రూపొందించారు. ఈ కార్యక్రమంపై శుక్రవారం సంబంధిత అధికారులు వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి ఉప్పరగూడెం గ్రామపంచాయతీ సర్పంచ్, వార్డు సభ్యులు, గ్రామస్థాయి సిబ్బందికి దిశానిర్దేశం చేశారు. ఎంపిక చేసిన గ్రామంలో నెల రోజుల్లోగా నిర్దేశించిన లక్ష్యాన్ని పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రతి ఇంటి వద్ద ఇంకుడు గుంతల నిర్మాణంపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ, పనులు ప్రణాళికాబద్ధంగా ముందుకు తీసుకెళ్లాలని సూచించారు. వర్షపు నీటిని వృథా కాకుండా భూమిలోకి ఇంకించేలా ఇంకుడు గుంతలు నిర్మించడం ద్వారా భూగర్భ జలాల పెంపునకు



దోహదపడుతుందని అధికారులు తెలిపారు. గ్రామంలో ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా అమలు చేసి, నిర్దేశిత గడువులోగా వంద శాతం లక్ష్యాన్ని సాధించాలని సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో డీఆర్‌డీఓ ఉమాహారతి, అదనపు డీఆర్‌డీఓ బాలరాజ్, ముఖ్య కార్యనిర్వహణాధికారి జానకిరెడ్డి, ఎంపీడీవో కే. శంకర్, ఎంపీఓ రాజ్‌కుమార్, ఏపీఓ రామ్మోహన్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ నాగసాయి, ఐకేపీ సీసీ చంద్రశేఖర్, ఉప్పరగూడెం సర్పంచ్ మల్లేశం, పంచాయతీ కార్యదర్శి కృష్ణవేణి, టెక్నికల్ అసిస్టెంట్ రమేష్, ఫీల్డ్ అసిస్టెంట్ రవి, శివ కుమార్ , అభిలాష్, గ్రామస్థులు పాల్గొన్నారు.

# అచ్చంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ ను సన్మానించిన నాయకులు

అచ్చంపేట అక్టోబర్ 16 (విజన్ ఆంధ్ర) : అచ్చంపేట వ్యవసాయ మార్కెట్ చైర్మన్ గా గోపాల్ రెడ్డి నూతనంగా పదవి బాధ్యతలు చేపట్టిన సందర్భంగా శుక్రవారం మార్కెట్ యార్డ్ కార్యాలయంలో ఆయనను నాయకులు శాలువాలు పూలమాలతో ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో అచ్చంపేట మున్సిపల్ మాజీ కౌన్సిలర్లు అప్ప శివ గౌరీ శంకర్ సునీత మోహిజ్ తదితరులు పాల్గొన్నారు



# కేబుల్ ఛానల్ జర్నలిస్టులకు అక్రిడిటేషన్ కార్డులు ఇవ్వాలి

## -టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య

హైదరాబాద్, అక్టోబర్ 16 (విజన్ ఆంధ్ర ): తెలంగాణలో అర్హులైన కేబుల్ ఛానల్ జర్నలిస్టులకు అక్రిడిటేషన్ కార్డులు వెంటనే మంజూరు చేయాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య డిమాండ్ చేశారు. శుక్రవారం ఆయన కేబుల్ ఛానల్ జర్నలిస్టులు,
యాజమాన్యం ప్రతినిధులతో కలిసి సమాచార భవన్ లో ఐఅండ్ పీఆర్ కమిషనర్ ముకుంద రెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు.
ఈ సందర్భంగా మామిడి సోమయ్య మాట్లాడుతూ,
కేబుల్ ఛానల్ జర్నలిస్టులు స్థానిక ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకురావడంలో కీలక పాత్ర పోషిస్తున్నారని,
అటువంటి అర్హత కలిగిన జర్నలిస్టులకు నిబంధనల ప్రకారం అక్రిడిటేషన్ కార్డులు ఇవ్వకపోవడం అన్యాయమని అన్నారు. మారుతున్న టెక్నాలజీ మేరకు కేబుల్ టీవీలతో పాటు,కొత్త టెక్నాలజీతో నడుస్తున్న ఐపీ టీవీలను కూడా ప్రభుత్వం గుర్తించి ఐపీ టీవీలకు కూడా అక్రిడిటేషన్ కార్డులు మంజూరు చేయాలని కోరారు. పెండింగ్ సమస్యలను పరిష్కరించి, కార్డుల మంజూరు



ప్రక్రియను వేగవంతం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కేబుల్, ఐపీ టీవీ చానల్స్ ప్రతినిధులు దేవేందర్ రెడ్డి, శుభాష్ గౌడ్, రవికుమార్, కుమారస్వామి, సుధాకర్ గౌడ్, బీజే రవికుమార్, భరత్ కుమార్, రాయపర్తి భానుప్రసాద్, పిట్ల ప్రతాప్, ఎం. కృష్ణ ప్రసాద్, బ్రహ్మం, గిరిబాబు, కళ్యాణ్ కుమార్, గోవింద్ తదితరులు పాల్గొన్నారు.

# కల్వకుర్తిలో వాసవి మాత వైభవం ధనలక్ష్మి రూపంలో భక్తులకు దర్శనం

**- రూ.55,55,555 విలువైన స్వర్ణాభరణాలతో అమ్మవారి దివ్య అలంకరణతో మెరిసిన ఆలయం!**

**దసరా ఉత్సవాల్లో సందడి - అమ్మవారిని దర్శించుకున్న రాష్ట్ర ఆహార కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాసరెడ్డి, ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు అమరవాది లక్ష్మీనారాయణ, ఉప్పల వెంకటేష్ దంపతులు!**

కల్వకుర్తి, అక్టోబర్ 16 – విజన్ ఆంధ్ర ఫ్రంట్ పేజ్ స్పెషల్:
దసరా నవరాత్రి ఉత్సవాల సందర్భంగా కల్వకుర్తి పట్టణంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయం భక్తి శ్రద్ధలతో, ఆధ్యాత్మిక శోభతో వెల్లివిరిసింది. శుక్రవారం అమ్మవారు ధనలక్ష్మి దేవి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చి, అనుగ్రహించారు.

ఈ సందర్భంగా అమ్మవారిని ఏకంగా రూ.55 లక్షల 55 వేల 555 రూపాయల విలువైన దివ్య స్వర్ణాభరణాలతో అత్యంత శోభాయమానంగా అలంకరించడం విశేషంగా ఆకట్టుకుంది. బంగారు ఆభరణాలతో మెరిసిపోతున్న ధనలక్ష్మి రూపంలోని వాసవి మాతను దర్శించుకునేందుకు ఉదయం నుంచే భక్తులు బారులు తీరారు. ఆలయ ప్రాంగణం భక్తుల కోలాహలంతో, భక్తి నామస్మరణతో మారుమ్రోగింది.

ప్రముఖుల దర్శనం – అందరిపై అమ్మవారి ఆశీస్సులు ఉండాలని ఆకాంక్ష! నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా రాష్ట్ర ఆహార కమిషన్ చైర్మన్ శ్రీ గోలి శ్రీనివాసరెడ్డి గారు, ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు శ్రీ అమరవాది లక్ష్మీనారాయణ గారు, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు, ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ శ్రీ ఉప్పల వెంకటేష్ గారు తన సతీమణి శ్రీమతి మంజుల గారితో కలిసి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, తొమ్మిది రోజులపాటు నవరాత్రి ఉత్సవాలను అత్యంత ఘనంగా నిర్వహిస్తూ, అమ్మవారికి ప్రత్యేక పూజలు, అర్చనలు చేస్తున్నట్లు తెలిపారు. కులమతాలకు అతీతంగా నవరాత్రి ఉత్సవాలు జరుపుకోవడం గొప్ప విషయమని, అమ్మవారి ఆశీస్సులు అందరిపై ఉండాలని, దుర్గామాత భక్తుల కోరికలను నెరవేర్చి సుఖసంతోషాలు, ఐశ్వర్యం ప్రసాదించాలని ఆకాంక్షించారు. త్వరలో బాలురకు కార్పొరేట్ స్థాయి ఉచిత కళాశాల

– పేదలకు అండగా ఉంటాం: ఉప్పల వెంకటేష్

అనంతరం ఉప్పల వెంకటేష్ మాట్లాడుతూ...
"వాసవి మాత ఆశీస్సులతో కల్వకుర్తి నియోజకవర్గంలో ఎంతోమంది పేద విద్యార్థులకు ఉచిత విద్య అందించడంతోపాటు, పేదలకు ఇళ్ల నిర్మాణం చేపడుతున్నాం. ప్రస్తుతం 600 మంది విద్యార్థులకు ఉచిత విద్య అందిస్తున్నాం. త్వరలో బాలురకు కూడా కార్పొరేట్ స్థాయి విద్యను ఉచితంగా అందించేందుకు ఒక కళాశాల ఏర్పాటు చేయబోతున్నాం. పేదల కోసం చేపడుతున్న ఈ విద్య, ఇళ్ల నిర్మాణ కార్యక్రమాలు భవిష్యత్తులోనూ నిరంతరం కొనసాగుతాయి. పేద ఆర్యవైశ్య కుటుంబాలకు సహాయం చేయడానికి మా ఇంటి తలుపులు ఎల్లప్పుడూ తెరిచే ఉంటాయి. వాసవి మాత ఆశీస్సులతో సేవా కార్యక్రమాలను మరింత విస్తరిస్తాం" అని స్పష్టం చేశారు.

వాసవి మాత సేవలో తరించిన భక్తులు, ఆలయ కమిటీ సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



# అంబర్పేట్ బతుకమ్మ కుంటలో ఘనంగా బతుకమ్మ సంబరాలు..

అంబర్పేట్: అక్టోబర్ 16 : అంబర్‌పేట్‌లోని బతుకమ్మ కుంట పార్కులో వాకర్స్ టీం మరియు యోగా టీం ఆవుల శివశంకర్ యాదవ్ ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను పురస్కరించుకుని సెంట్రల్ ఎక్సైజ్ కాలనీ శారద నగర్ కాలనీ మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చి వేడుకలను ఉత్సాహంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా మహిళలు సంప్రదాయ బతుకమ్మ పాటలు పాడుతూ, బతుకమ్మల చుట్టూ ఆడిపాడుతూ సందడి చేశారు. పూల పండుగతో ప్రాంతమంతా పండుగ వాతావరణం నెలకొంది. తెలంగాణ ఆడపడుచుల ఐక్యతకు, ఆత్మీయతకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగ విశిష్టతను చాటుతూ మహిళలు ఉత్సాహంగా వేడుకల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి వాకర్స్ టీం సభ్యులు స్థానికులు వెంకటేష్ , మురళి, శివ, లక్ష్మణ్, సూర్య, జ్ఞానేశ్వర్, శ్రీనివాస్ ,విశ్వనాథరెడ్డి హాజరయ్యారు

# ఇండియా కూటమి రాహుల్ గాంధీ ఆరోపణ అర్థరహిత్యం

## -ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్వర్ పై ఆరోపణలు మానుకోవాలి

### --ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడు చంటి ప్రభు

సంగారెడ్డి డెస్క్ విజన్ ఆంధ్ర అక్టోబర్ 16 : ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్వర్ పై ఇండియా కూటమి తప్పుడు ఆరోపణలు అర్థరహితమైనవని సంగారెడ్డి జిల్లా ఎస్సీ మోర్చా అధ్యక్షులు చంటి ప్రభు పేర్కొన్నారు. శుక్రవారం జోగిపేట పట్టణంలో ఉన్న సహకార సంఘం ఆవరణలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ,

సర్ పై ఆరోపణలు చేయడం అవివేకమే అవుతుందని విమర్శించారు.దేశంలో మోడీకి ప్రజల్లో పెరుగుతున్న ఆదరణ చూడలేకనే సర్ ప్రక్రియను ఇండియా కూటమి ముందేసుకుందన్నారు. సర్ పై తప్పుడు ప్రచారం చేసేందుకు ఓట్లు తొలగిస్తున్నట్లు ప్రచారం చేస్తుందన్నారు. మోడీ పాలనలో ప్రజలు ఆనందంగా ఉండటాన్ని జీర్ణించుకోలేని ఇండియా కూటమి చిచ్చు పెట్టేందుకు పథకం రచించుతున్నట్లు విమర్శించారు.

అవినీతి మచ్చలేని నాయకుడిగా ఎదుగుతున్న మోడీని బదునాం చేసేందుకు కుట్రలు చేస్తున్నట్లు విమర్శించారు. బిజెపి వైపు ప్రజలు ఉన్నారని చెప్పడానికి ఇటీవల నాలుగు రాష్ట్రాలలో జరిగిన ఎన్నికల



ఫలితాలే నిదర్శనమన్నారు. ఓటమిని జీర్ణించుకోలేని ఇండియా కూటమి చీఫ్ ఎన్నికల అధికారిని తొలిగించాలనటం విడ్డురమ్మన్నారు. రాహుల్ గాంధీ రాజ్యాంగ పుస్తకం

చేతిలో పట్టుకొని అత్యున్నతమైన న్యాయస్థానాన్ని ముట్టడించే ప్రయత్నం చేయడం సిగ్గుమాలిన చర్యగా అభివర్ణించారు. ఆయనకు రాజ్యాగపై ఏ మేరకు అవగాహన ఉందో స్పష్టమైందన్నారు. సవరణ ప్రక్రియ 2002లో కాంగ్రెస్ హయాంలో జరిగిందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా నాయకులు పల్వట్ల జగదీశ్వర్ ఆర్ ప్రభాకర్ గౌడ్, గాజుల నవీన్, బాజీ కౌన్సిలర్ గాజుల అనిల్, ప్రభాస్, కడల రాములు, నవాబు గారి భూమయ్య, తదితరులు పాల్గొన్నారు.

# భవాని స్వాముల పాదయాత్ర

## – చిలిపిచేడ్ మండల కేంద్రం నుండి చాముండేశ్వరి క్షేత్రం వరకు నడిచిన కన్నె స్వాములు

చిలిపిచేడ్ అక్టోబర్ 16 విజన్ ఆంధ్ర: మెదక్ జిల్లా చిలిపిచేడ్ మండల కేంద్రంలో దేవీ నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని గ్రామంలోని యువకులు దుర్గాదేవి విగ్రహ ప్రతిష్టను గావించి, భవానీ దీక్షను పూని ఆరు రోజులుగా నిష్ఠతో రోజు అమ్మవారికి విశిష్ట పూజా కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. ఆరవ రోజు అవతారమైన శ్రీ సరస్వతీదేవి (కాత్యాయనీ దేవి) రూపంలో అమ్మవారు దర్శనమిచ్చింది. భవాని దీక్షను తీసుకున్న కన్నె స్వాములు, మాత స్వాములు శుక్రవారం ఉదయం బ్రహ్మ ముహూర్తం లోనే పూజా కార్యక్రమాలు అన్ని నిర్వహించుకుని పాదయాత్రగా మెదక్ జిల్లాలోని ప్రసిద్ధిగాంచిన దేవాలయాల్లో ఒకటి శ్రీ చాముండేశ్వరి దేవి ఆలయంకు ఎంతో భక్తిశ్రద్ధలతో 23 మంది స్వాములు శివనామస్మరణ, భవాని మాత నామస్మరణలతో గీతాలాపనలు చేస్తూ వెళ్లడం జరిగింది. 6 కిలోమీటర్లు అలుపెరుగక నడిచి చాముండేశ్వరి దేవిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్వాములు కార్తీక్, మనిచరణ్, మహేష్, రాజు, సాయి వెంకట్, దీపక్, సంజయ్, ప్రణయ్ కుమార్, మాత స్వాములు దీపిక, ప్రవళిక, మైత్రి, లహరి తదితరులు పాల్గొన్నారు.



# బాల వికాస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మినరల్ వాటర్ ప్లాంట్ ప్రారంభించిన గ్రామ సర్పంచ్ ఆర్. వీరమ్మ

**- ముఖ్య అతిగా పాల్గొన్న సీఐ రేణుక రెడ్డి**

**- గ్రామ ప్రజల మన్ననలు పొందుతున్న సర్పంచ్ ఆర్.వీరమ్మ**

మెదక్ /రేగోడ్ అక్టోబర్ 16(విజన్ ఆంధ్ర ): రేగోడ్ మండల కేంద్రంలోని జగిర్యాల గ్రామంలో శుక్రవారం బాల వికాస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వాటర్ మినరల్ ప్లాంట్ ను గ్రామ సర్పంచ్ ర్యాకల వీరమ్మ చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ వీరమ్మ మాట్లాడుతు గ్రామ ప్రజలకు స్వచ్ఛమైన నీటిని అందించాలనే ఉద్దేశ్యంతో బాల వికాస్ ఫౌండేషన్ వారి సహకారంతో ప్రారంభించినట్లు తెలిపారు.రానున్న రోజుల్లో గ్రామ ప్రజల సహకారంతో అన్ని విధాలా అభివృద్ధి చేసి ఉత్తమ గ్రామ పంచాయతీ దిశగా ముందుకు వెళ్తామని అన్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అల్లాదుర్గ్ సిఐ రేణుక రెడ్డి పాల్గొన్నారు.వారు మాట్లాడుతూ గ్రామ ప్రజలు శాంతిభద్రతలకు సహకరించి మండలంలో గ్రామానికి



మంచి పేరు వచ్చేవిదంగా ప్రతి ఒక్కరు నడుచుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో బాల వికాస్ సంస్థ మేనేజర్ మధు సుధాన్ కోఆర్డినేటర్ బాల మోహన్ రెడ్డి ,ప్రసూన రెడ్డి,పీసీసీ సభ్యులు మున్నూరు కిషన్, మండల పార్టీ అధ్యక్షులు దిగంబర్ రావు, ఎస్ఐ పోచయ్య,రేగోడు మండల సర్పంచ్ ఫోరం అధ్యక్షులు పర్వీన్ చోటుమియా,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మన్నే భాస్కర్, ఏయంసి డైరెక్టర్ శ్రీధర్ గుప్తా,గ్రామ కార్యదర్శి పాషా ,మాజీ సర్పంచ్ రాములు,గ్రామ ఉపసర్పంచ్ బోయిని రమేష్,వార్డు మెంబర్లు సుంకే బస్వరాజ్ ,హమీద్,గ్రామ యువకులు,మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# సంగారెడ్డి జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం..

**- ఆర్టీసీ బస్సును ఢీకొన్న ఆటో**

**-జోగిపేట--మెదక్ ప్రధాన రహదారిపై ప్రమాదం.. ఆటో డ్రైవర్ పరిస్థితి విషమం**

**-గుంతలమయమైన రోడ్డే ప్రమాదానికి కారణమని స్థానికుల ఆగ్రహం.. వెంటనే మరమ్మతులు చేపట్టాలని డిమాండ్**

మారడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ క్రమంలో చింతకుంట సమీపంలో ఆటో అదుపుతప్పి గుంతలో పడటంతో ఎదురుగా వస్తున్న ఆర్టీసీ బస్సును ఢీకొట్టినట్లు సమాచారం. ఈ ప్రమాదంలో చిలిపిచేడ్ మండలం చండూరుకు చెందిన ఆటో డ్రైవర్ గొల్ల లక్ష్మణ్ తీవ్రంగా గాయపడ్డారు. వెంటనే స్పందించిన స్థానికులు క్షతగాత్రుడిని ప్రైవేట్ వాహనంలో సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

రహదారి దుస్థితిపై స్థానికుల ఆగ్రహం

జోగిపేట--మెదక్ ప్రధాన రహదారి చాలా కాలంగా గుంతలమయంగా ఉన్నప్పటికీ సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రహదారిపై ఏర్పడిన గుంతల కారణంగా వాహనదారులు ప్రమాదాల బారిన పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రోడ్డు మరమ్మతులు చేపట్టడంలో నిర్లక్ష్యం కారణంగా ప్రజల ప్రాణాలకు ముప్పు ఏర్పడుతోందని విమర్శిస్తున్నారు.

వెంటనే రోడ్డు మరమ్మతులు చేపట్టాలి

ఇప్పటికైనా ప్రభుత్వం, సంబంధిత అధికారులు స్పందించి జోగిపేట--మెదక్ ప్రధాన రహదారికి మరమ్మతులు చేపట్టాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. రహదారిపై గుంతలను పూడ్చి, ప్రయాణానికి అనుకూలంగా తీర్చిదిద్దాలని కోరుతున్నారు. భవిష్యత్తులో ఇలాంటి ప్రమాదాలు జరగకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు. పోలీసుల విచారణ

ప్రమాద సమాచారం అందుకున్న జోగిపేట పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. ప్రమాదానికి గల కారణాలపై విచారణ చేపట్టినట్లు సమాచారం.

# జనాభా గణన రెండో దశపై ఛార్జ్ క్లర్కులు, టెక్నికల్ అసిస్టెంట్లకు శిక్షణ

మహబూబ్ నగర్ : జిల్లాలో చేపట్టనున్న జనాభా గణన రెండో దశను పకడ్బందీగా నిర్వహించేందుకు అధికారులు, సిబ్బంది నిర్దేశిత విధివిధానాలను పాటించాలని డైరెక్టర్ ఆఫ్ సెన్సస్ ఆపరేషన్స్ భారతి హోలీకేరి సూచించారు.

శుక్రవారం మహబూబ్‌నగర్ కలెక్టరేట్‌లోని ఎన్.ఐ.సి వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లా కలెక్టర్, ప్రిన్సిపల్ సెన్సస్ అధికారి ఖుష్బూ గుప్తా సమక్షంలో ప్రారంభించి మొదటి రోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హైదరాబాద్ నుండి డైరెక్టర్ ఆఫ్ సెన్సస్ ఆపరేషన్స్ భారతి హోలీకేరి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

అక్టోబర్ 16, 17 న నిర్వహించే రెండు రోజుల జిల్లా స్థాయిల శిక్షణలో భాగంగా జనాభా గణన రెండో దశలో చేపట్టాల్సిన పనులు, అధికారుల బాధ్యతలపై అవగాహన కల్పించారు. అలాగే ఛార్జ్ క్లర్కులు, టెక్నికల్ అసిస్టెంట్లకు శిక్షణ ఇచ్చారు.

ఈ సందర్భంగా డైరెక్టర్,డైరెక్టర్ ఆఫ్ సెన్సస్ ఆపరేషన్స్ భారతి హోలీకేరి మాట్లాడుతూ జనాభా గణన రెండో దశలో అనుసరించాల్సిన విధివిధానాలు, నిర్వహించాల్సిన పనులు, అధికారుల విధులు, బాధ్యతలను అధికారులకు వివరించారు. జనాభా గణన ప్రక్రియలో ఎలాంటి తప్పిదాలకు తావులేకుండా, నిబంధనలకు అనుగుణంగా విధులు నిర్వహించాలని సూచించారు.

అనంతరం హైదరాబాద్ నుంచి వచ్చిన శిక్షకులు దయానందం,




శివరామకృష్ణ ఛార్జ్ క్లర్కులు, టెక్నికల్ అసిస్టెంట్లకు జనాభా గణన రెండో దశలో చేపట్టాల్సిన పనులు, అనుసరించాల్సిన పద్ధతులపై శిక్షణ ఇచ్చారు. రెండు రోజుల శిక్షణలో భాగంగా జనాభా గణన నిర్వహణకు సంబంధించిన నిబంధనలు, సాంకేతిక అంశాలు, విధుల నిర్వహణపై అధికారులకు అవగాహన కల్పించనున్నారు.

ఈ కార్యక్రమంలో అడిషనల్ ప్రిన్సిపల్ సెన్సస్ అధికారి రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.ఎల్.బి. హరిప్రియ, అసిస్టెంట్ కలెక్టర్ అండర్ ట్రైనీ, సాయి శివాని, జిల్లా సెన్సస్ అధికారి బి. నర్సింలు పాల్గొన్నారు, తదితరులు పాల్గొన్నారు.

# పీఆర్‌టీయూ టీఎస్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడిగా శాతం రాములు నియామకం

చౌటకూర్ అక్టోబర్ 16 (విజన్ ఆంధ్ర):- పీఆర్‌టీయూ టీఎస్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడిగా శివంపేట జెడ్పీహెచ్ఎస్ పాఠశాల ఉపాధ్యాయుడు శాతం రాములు నియమితులయ్యారు. ఈ మేరకు రాష్ట్ర అధ్యక్షుడు సుంకరి భిక్షం గౌడ్ అక్టోబర్ 16, 2026న నియామక ఉత్తర్వులు జారీ చేశారు. నల్గొండ పట్టణంలోని ఓ గార్డెన్‌లో నిర్వహించిన రాష్ట్ర కౌన్సిల్ సమావేశంలో శాతం రాములు ప్రమాణ స్వీకారం చేశారు.

ఈ సందర్భంగా శాతం రాములు మాట్లాడుతూ, తనపై నమ్మకంతో రాష్ట్రస్థాయి బాధ్యతలు అప్పగించినందుకు సంతోషం వ్యక్తం చేశారు. ఉపాధ్యాయులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ, వారి సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని తెలిపారు.తన నియామకానికి సహకరించిన రాష్ట్ర మాజీ అధ్యక్షుడు గుండు లక్ష్మణ్, సంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు ఆకుల మానయ్య, ప్రధాన కార్యదర్శి ఎం. విట్టల్ రెడ్డి, చౌటకూర్ మండల అధ్యక్షుడు మోహన్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి ప్రభాకర్‌తో పాటు మండల కార్యవర్గ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.శాతం రాములు గతంలో నారాయణఖేడ్‌లో ప్రధాన బాధ్యతలు నిర్వహించడంతో పాటు చౌటకూర్ మండల ప్రధాన కార్యదర్శిగా కూడా సేవలందించారు. ప్రస్తుతం శివంపేట జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో ఉపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తున్న ఆయనకు రాష్ట్ర కార్యవర్గంలో కీలక బాధ్యత దక్కడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు.

# పేదల సంక్షేమమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

- ప్రభుత్వ విప్ యెన్నం శ్రీనివాస్ రెడ్డి
- పదేండ్ల సమస్యకు పరిష్కారం
- 310 కుటుంబాలకు డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లపై చట్టబద్ధమైన హక్కులు
- ఆదర్శనగర్ కాలనీ అభివృద్ధికి రూ.2 కోట్లు.. నగరంలో రూ.603 కోట్లతో భూగర్భ మురుగునీటి వ్యవస్థ

మహబూబ్ నగర్ : వచ్చే ఎన్నికల గురించి కాకుండా, వచ్చే తరాల భవిష్యత్తు కోసం పనిచేసే నాయకులే చరిత్రలో నిలిచిపోతారు పేదల సంక్షేమమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం అన్నారు ప్రభుత్వ విప్ యెన్నం శ్రీనివాస్ రెడ్డి మహబూబ్‌నగర్ పట్టణంలోని క్రిస్టియన్‌పల్లి, ఆదర్శనగర్ ప్రాంతాలకు చెందిన 310 మంది డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల లబ్ధిదారులకు , అన్నపూర్ణ గార్డెన్స్‌లో నిర్వహించిన ఓ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ శ్రీమతి ఖుష్బూ గుప్తాతో కలిసి ఇళ్ల పట్టాలను పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, పేదలకు చట్టబద్ధమైన హక్కులు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. 523 సర్వే నంబర్ పరిధిలో అనేక చిక్కుముడులు ఉన్నప్పటికీ, వాటిని ఒక్కొక్కటిగా పరిష్కరించి 310 కుటుంబాలకు ఇళ్లపై చట్టబద్ధమైన హక్కులు కల్పించడం తనకు సంతోషంగా ఉందని అన్నారు. గతంలో డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను నిర్మించి లబ్ధిదారులకు అందించినప్పటికీ, సరైన గుర్తింపు పత్రాలు, చట్టబద్ధమైన ధ్రువపత్రాలు లేకపోవడంతో అనేక కుటుంబాలు ఇబ్బందులు ఎదుర్కొన్నాయని తెలిపారు. ఇళ్లను వారసులకు బదిలీ చేసే విషయంలోనూ సమస్యలు తలెత్తాయని ఆయన పేర్కొన్నారు. భవిష్యత్తులో ఎలాంటి న్యాయపరమైన ఇబ్బందులు చిక్కుముడులు రాకుండా అన్ని అంశాలను పరిశీలించి, చట్టపరమైన ప్రక్రియలను పూర్తి చేసిన తర్వాతే పట్టాలు పంపిణీ చేస్తున్నామని ఆయన వివరించారు. ఈ పట్టాలు కేవలం కాగితాలు కావని, కుటుంబాలకు భద్రత కల్పించే చట్టబద్ధమైన హక్కులని అన్నారు. రాబోయే తరాలు కూడా తమ ఇంటిపై గర్వంగా హక్కు ప్రకటించుకునేలా చర్యలు తీసుకున్నామని తెలిపారు. ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం ప్రజాప్రతినిధులకు ప్రజోపయోగ కార్యక్రమాలు చేపట్టేందుకు ప్రోత్సాహం అందిస్తోందని పేర్కొన్నారు. ప్రజలను కేవలం ఓటు బ్యాంకుగా చూసే నాయకత్వానికి, వారి జీవితాల్లో వెలుగులు నింపేందుకు పనిచేసే నాయకత్వానికి ఎంతో తేడా ఉంటుందని, .మహబూబ్‌నగర్ నగరంలో గతంలో జరిగిన అక్రమాలు, ఆక్రమణలు, బెదిరింపులు, అక్రమ కేసులకు సంబంధించిన సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరిస్తూ, చట్టబద్ధమైన శాశ్వత పరిష్కారాలు చూపడమే తమ లక్ష్యమని స్పష్టం చేశారు.

పేదరికానికి కులం, మతం ఉండవని, అన్ని వర్గాల పేదలకు సమానంగా న్యాయం చేయడమే నిజమైన ప్రజాసేవ అని ఆయన స్పష్టం చేశారు. మహబూబ్‌నగర్ నగరాన్ని ఒక కుటుంబంగా భావించి, ప్రజలందరి అభివృద్ధికి కృషి చేస్తున్నామని తెలిపారు. 523 సర్వే నంబర్ పరిధిలోని కాలనీని మహబూబ్‌నగర్‌లోనే ఆదర్శవంతమైన కాలనీగా తీర్చిదిద్దేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నామని ఎమ్మెల్యే వెల్లడించారు. ఇళ్ల పట్టాల పంపిణీతోనే తమ బాధ్యత పూర్తికాదని, కాలనీలో మౌలిక సదుపాయాలను మెరుగుపరచడం కూడా ప్రభుత్వ బాధ్యతేనని అన్నారు. కాలనీ అభివృద్ధి కోసం త్వరలో రూ.2 కోట్లతో పనులు చేపట్టనున్నట్లు ప్రకటించారు. కాలనీలో అంగన్‌వాడీ కేంద్రం, ప్రాథమిక పాఠశాల వంటి సదుపాయాలు అందుబాటులో లేని పక్షంలో వాటిని కల్పించేందుకు తక్షణమే చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ అంశంపై జిల్లా కలెక్టర్‌గారితో చర్చిస్తున్నట్లు వెల్లడించారు. నగర ప్రజలు మురుగునీటి సమస్యలతో అనారోగ్యానికి గురికాకుండా రూ.603 కోట్లతో భూగర్భ మురుగునీటి పారుదల వ్యవస్థను తీసుకొచ్చామని తెలిపారు. ఈ ప్రాజెక్టు పూర్తిస్థాయిలో అమలైతే నగరంలో పారిశుద్ధ్య పరిస్థితులు మెరుగుపడతాయని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో మహబూబ్‌నగర్‌ను సుందరమైన, ఆదర్శవంతమైన నగరంగా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నామని చెప్పారు.

మహబూబ్‌నగర్ డిగ్రీ కళాశాల అభివృద్ధికి రూ.70 కోట్లు మంజూరు చేయించామని, మొదటి దశలో రూ.20 కోట్లతో పనులు ప్రారంభించామని చెప్పారు. ఎంవీఎస్ జూనియర్ కళాశాల పాత భవనాల స్థానంలో కొత్త భవనాలు నిర్మిస్తున్నామని, సుమారు 2,000 మంది విద్యార్థులు నర్సరీ నుంచి ఇంటర్మీడియట్ వరకు చదువుకునేలా ఆ విద్యాసంస్థను తెలంగాణ పబ్లిక్ స్కూల్ తరహాలో అభివృద్ధి చేయనున్నట్లు వివరించారు. గర్ల్స్ జూనియర్ కళాశాల కొత్త భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేశామని, త్వరలో పనులు ప్రారంభిస్తామని తెలిపారు. నడిగడ్డలోని ఒకేషనల్ కళాశాల అభివృద్ధికి రూ.3 కోట్లు కేటాయించి ఆధునిక సదుపాయాలు కల్పించామని, పక్కనే ఉన్న జూనియర్ కళాశాల భవన నిర్మాణానికి మరో రూ.2 కోట్లు మంజూరు చేసినట్లు వెల్లడించారు. ప్రభుత్వ ఐటీఐల్లో ఆధునిక సాంకేతిక విద్య అందించేందుకు రాష్ట్రంలో ఏర్పాటు చేస్తున్న 10 అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్లలో రెండింటిని మహబూబ్‌నగర్‌కు తీసుకొచ్చామని సుమారు రూ.68 కోట్లతో ఆధునిక యంత్రాలు, సాంకేతిక పరికరాలను ఏర్పాటు చేసి, టాటా గ్రూప్ సహకారంతో విద్యార్థులకు నైపుణ్య శిక్షణ అందిస్తున్నామని చెప్పారు. శిక్షణ పూర్తి చేసుకున్న వారిలో సుమారు 95 శాతం మందికి ఉద్యోగావకాశాలు లభిస్తున్నాయని పేర్కొన్నారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆశయాలను సాధించేందుకు విద్య, జ్ఞానం అత్యంత ముఖ్యమని ఎమ్మెల్యే అన్నారు. ఒక కుటుంబం విద్య ద్వారా అభివృద్ధి చెందితే, దానిని చూసి మరో వెయ్యి కుటుంబాలు స్ఫూర్తి పొందుతాయని పేర్కొన్నారు. పిల్లలు ఉన్నత విద్యను అభ్యసించి ఐఏఎస్, ఐపీఎస్ అధికారులుగా, పారిశ్రామికవేత్తలుగా, ఇతర ఉన్నత స్థానాల్లో నిలవాలని ఆకాంక్షించారు. తల్లిదండ్రులు తమ పిల్లల విద్యపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని, భవిష్యత్తు తరాలు మెరుగైన జీవితాన్ని గడిపేలా ప్రోత్సహించాలని కోరారు. ప్రజలకు సంక్షేమ పథకాలు అందించడం, కష్టాల్లో అండగా నిలవడం, పిల్లలకు నాణ్యమైన విద్యను అందించి ఉపాధి అవకాశాలు కల్పించడమే నిజమైన రాజకీయమని అన్నారు. వచ్చే ఎన్నికల గురించి మాత్రమే కాకుండా, వచ్చే తరాల భవిష్యత్తు కోసం పనిచేసే నాయకులే చరిత్రలో నిలిచిపోతారని పేర్కొన్నారు. మహబూబ్‌నగర్ నగర అభివృద్ధికి, పేద ప్రజల సంక్షేమానికి, విద్యార్థుల భవిష్యత్తుకు నిరంతరం కృషి చేస్తామని హామీ ఇచ్చారు. కుటుంబ సభ్యులందరూ ఈ ఆనందంతో బతుకమ్మ, దసరా పండుగలను సంతోషంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు. క్రిస్టియన్‌పల్లిలో ఇంకా ఏవైనా అభివృద్ధి పనులు చేపట్టాల్సి ఉంటే జిల్లా యంత్రాంగం తరఫున అవసరమైన సహకారం అందిస్తామని కలెక్టర్ హామీ ఇచ్చారు. పట్టాల పంపిణీ కార్యక్రమం విజయవంతం కావడానికి సహకరించిన ప్రజాప్రతినిధులు, అధికారులు, ఇతరులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రజలందరికీ బతుకమ్మ, దసరా పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మేయర్ జి. మమత, డిప్యూటీ మేయర్ మారేపల్లి సురేందర్ రెడ్డి, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, మున్సిపల్ కమిషనర్ రామానుజులరెడ్డి, 10వ డివిజన్ కార్పొరేటర్ రమేష్, తో పాటు ఇతర కార్పొరేటర్లు, ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.